RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 152 పేజీలు: 08 సోమవారం17నవంబర్2025



## ఘర్ వాపసీపై

# హిందువుల్లో ఆలోచన

ప్రజా గొంతుక డెస్క్ హిందువులంతా ఏకమయ్యారని అన్నారు. జూబ్లీహిల్స్ ఫలితాలు హిందువులకు గుణ పాఠమైందని ఆయన పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఇతర మతాల్లో చేరిన వారంతా తిరిగి హిందుమతంలోకి రావాలని (ఘర్ వాపసీ) బండి సంజయ్ పిలుపునిచ్చారు. ఇతర మతాల్లో చేరిన వారు మళ్లీ హిందూ మతంలో చేరడానికి ద్వారాలు తెరిచే ఉంటాయన్నారు. హిందుమతస్థులు ఓటు బ్యాంకుకావల్సిందేనని ఆయన అన్నారు.హిందూ సనాతన ధర్మ రక్షణే తన లక్ష్యమన్నారు. ఎపి డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ సనాతన ధర్మ ప్రచారం చేయడం వల్ల ఇతర మతాల్లో చేరిన హిందువులందరికీ తిరిగి మన మతంలోకి వచ్చేయాలన్న పునరాలోచన కనబడుతోందని బండి సంజయ్ అన్నారు.



## బిసిలను మోసం చేస్తే రాష్ట్రం అగ్నిగుండమే

ప్రజా గొంతుక డెస్క్ బిసి రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలకు వెళ్ళాలని బిసి నేతలు డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు పెంచకుండా తొందరపడి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళితే బిసిల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. రిజర్వేషన్ల సాధనకు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని, ఇందుకు సంబంధించి కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవాలని బిసి జెఎసి వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిసి జెఎసి ఇచ్చిన అష్టంగా ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం జెఎసి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రన్ ఫర్ సోషల్ జస్టిస్ పేరుతో బిసిలు పెద్ద ఎత్తున రన్ నిర్వహించారు

## చలి పంజా.. తెలంగాణ గజగజ

ప్రజా గొంతుక డెస్క్ ఆదివారం తొమ్మిది జిల్లాలో 10 డిగ్రీల కంటే తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీచేసిందిఅత్యల్పంగా కుమురం భీం ఆసిఫాబాద్‌లో 7.4 డిగ్రీలు కాగా, వరుసగా సంగారెడ్డిలో 8.1, ఆదిలాబాద్‌లో 8.4, రాజన్న సిరిసిల్లలో 8.6, వికారాబాద్‌లో 9.1, కామారెడ్డిలో 9.4, సిద్దిపేటలో 9.6, జగిత్యాలలో 9.7, నిజామాబాద్‌లో 9.9, మెదక్, రంగారెడ్డిలో 10, నిర్మల్‌లో 10.1, కరీంగనర్‌లో 10.6, పెద్దపల్లిల్లో 10.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. హైదరాబాద్‌లో 12.7 డిగ్రీలు నమోదయినట్లు టిజిపిడిఎస్ వెల్లడించింది.






## ఫోర్త్ వండర్‌గా రామోజీఫిల్మ్‌సిటీ


ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన ప్రసంగంలో రామోజీ ఫిల్మ్‌సిటిని రాష్ట్రానికి నాలుగో వండర్‌గా అభివర్ణించారు. ఛార్మినార్, గోల్కొండ, హైటెక్ సిటీ తరువాత రామోజీ ఫిల్మ్‌సిటీ తెలంగాణ ఖ్యాతిని మరింత పెంచిందని అన్నారు.”రోజు ఎన్ని పత్రికలు వచ్చినా, నిజం తెలుసుకోవాలంటే ఈనాడు చదవాల్సిందే. రాత్రి 9 గంటల ఈటీవీ వార్తలు తప్పకుండా చూస్తా” అని పేర్కొన్నారు.

## చంద్రబాబుతో రేవంత్ రెడ్డి ముచ్చట్లు..

ప్రజా గొంతుక డెస్క్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన ఈ పురస్కారాల ప్రదాన కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి ,చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారిద్దరూ పక్కపక్కనే కూర్చొని సరదాగా మాట్లాడుతున్నారు. మాట్లాకున్నంత సేపు నవ్వుతూనే కనిపించారు. దీనికి సంబంధించినసోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



## మీడియా ప్రధాన భూమిక



ప్రజా గొంతుక డెస్క్ అసలు వార్తలు ఏమిటో, ఫేక్ వార్తలేమిటో చెప్పాల్సింది మీడియా మాత్రమేనని ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ పేర్కొన్నారు.కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు డ్రగ్స్ రక్కసిపై అంతా పోరాటం చేయాలని ఇందుకు మీడియా ప్రధాన భూమిక వహించాలని ఆయన కోరారు. డ్రగ్స్ ఫ్రీ ఇండియాగా మార్చడం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 17 నవంబర్ 2025



# సునీతకు బహుమతి అందజేస్తున్న పాపినేని

ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్ మండల కేంద్రంలోని సిపిఎం ఆఫీసు నందు ఆదివారం -అధ్యయనం లో భాగంగా కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన స్టడీ సర్కిల్ నిర్వహించడం జరిగింది. ఈ స్టడీ సర్కిల్ కు పాపినేని రామ నర్సయ్య ఉపాధ్యాయులుగా వ్యవహరించి అన్ని రంగాలలో పురోగమిస్తున్న సోషలిస్టు చైనా అనే పాఠాన్ని బోధించారు. స్టడీ సర్కిల్ అనంతరం స్టడీ సర్కిల్స్ కి క్రమం తప్పకుండా హాజరవుతున్న మధిర డివిజన్ మహిళా సంఘం అధ్యక్షురాలు జొన్నలగడ్డ సునీతను అభినందిస్తూ స్వర్గీయ సీతారాం ఏచూరి చిత్రపటాన్ని రామ నరసయ్య మరియు మధిర డివిజన్ మహిళా సంఘం కార్యదర్శి పయ్యావుల ప్రభావతి అందజేశారు. ఈ స్టడీ సర్కిల్లో దొండపాటి నాగేశ్వరరావు, కిలారు సురేష్, బంధం శ్రీనివాసరావు చలమల హరికిషన్ రావ్, బొప్పాల రమేష్, బోయినపల్లి పున్నయ్య, బూర్గుల అప్పచారి, ఉప్పర శ్రీను, పిల్లలమర్రి వెంకట అప్పారావు ఎస్ కె షీలార్ ఎస్.కె బాజీ షరీఫ్ ఏసుపోగు బాబు తదితరులు హాజరయ్యారు.



# ఆక్సిమెడ్ గాస్ ఇండస్ట్రీస్ ని

## ప్రారంభించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ నవంబర్ 16 ( ప్రజా గొంతుక ) పటాన్ చెరువు నియోజకవర్గం అమీన్ పూర్ మున్సిపాలిటీ సుల్తాన్ పూర్ లోని మెడికల్ డివైస్ పార్క్ వద్ద ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన ఆక్సిమెడ్ గాస్ ఇండస్ట్రీస్ ని ప్రారంభించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు.ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.వారు మాట్లాడుతూ....సరైన వ్యక్తిగత రక్షణ పరికరాలను ఉపయోగించడం, క్రమం తప్పకుండా నిర్వహణ పరికరాలను నిర్వహించడం వాయువుల సరైన నిల్వ నిర్వహణను నిర్ధారించడం తదితర భద్రత వంటి ముఖ్యమైన చర్యలను చూసుకోవాలని యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, తాజా మాజీ కౌన్సిలర్లు అనంత స్వామి ముదిరాజ్, మురళి యాదవ్, సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, ధర్మా రెడ్డి, బాలకృష్ణా రెడ్డి, 24వ వార్డు ప్రెసిడెంట్ రమేష్ ముదిరాజ్, జిన్నారం మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాయికోటి రాజేశ్, నిర్వాహకులు తిరుమలేష్, చంద్ర, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావు, కేటీఆర్ లను విమర్శించే హక్కు కవితకు లేదు.

జిల్లా జెడ్పి మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్.శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 16:బిఆర్ఎస్ పార్టీ, కేటీఆర్, హరీష్ రావు పేర్లు ఉచ్చరించే హక్కు కల్వకుంట్ల కవితకు లేదని జడ్పీ కోఆప్షన్ మాజీ శివంపేట సభ్యులు మన్సూర్ విమర్శించారు. ఆయన శివంపేటలో విలేకరుల సమావేశంలోమాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పుణ్యాన ఎంపి గా, ఎమ్మెల్సీగా ఎన్నికయి పార్టీని విమర్శిండము ఆమె దిగజారుడు రాజకీయనికి నిదర్శనం అని అన్నారు. పార్టీ అధినేత కేసీఆర్ కూతురు కాబట్టే ఇన్ని రోజులు ఓపిక పట్టమని వివరించారు. గతంలో లిక్కర్ కేసులో, జైలుకు వెళ్లడంతోనే, 2023లో పార్టీ అధికారం కోల్పోవడం జరిగిందని అన్నారు. పార్టీలో, ఉద్యమంలోఎంతో మంది నాయకులు ఉన్నా కేసీఆర్ కూతురు కాబట్టే అవకాశాలు వచ్చిన,



నాయకులందరు అధిష్టానం నిర్ణయాన్ని శిరసవహించామని అన్నారు, కేసీఆర్ లేకపోతే కవిత అడ్రస్ ఉండదని, ఉద్యమాలగడ్డ మెదక్ వచ్చి కేటీఆర్ ను, హరీష్ రావు ను విమర్శిదం ఆమె చౌకబారుతనానికి నిదర్శనం అని అన్నారు. హరీష్ రావు కు రెడ్డిపల్లి, చిప్పల్ తూర్తి లో 400ఎకరాల్లో ఫార్మ్ హౌస్ ఉందని విమర్శిడం చూస్తుంటే మతిభ్రమి%శీ%చిదని అన్నారు. హరీష్ రావు ప్రజల్లో ఉన్న వ్యక్తని, మీ లాగా పార్ట్ టైమ్ పొలిటిషన్ కాదని అన్నారు హరీష్ రావు కు ఫార్మ్ హౌస్ ఉందని నిరూపించకపోతే కవిత ను అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికయినా అవగాహనాతో మాట్లాడాలని సూచించారు.నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మా రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పార్టీ బలియమైన శక్తిగా ఎదిగిందని, నర్సాపూర్ నియోజకవర్గంలో రాబోవు రోజుల్లో స్థానికసంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురావేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# ఆకర్షణీయమైన ప్రకటనలతో సైబర్ మోసాలు



ఖమ్మంజిల్లా పోలీస్ కమిషనర్... ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుసైబర్ మోసగాళ్లు నకిలీ ఆన్లైన్ ట్రేడింగ్ యాప్లు, వెబ్ సైట్లు రూపొందించి, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని చెబుతూ పెట్టుబడిదారులను ఆకర్షించి మోసం చేస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్తెలిపారు. కొత్త కంపెనీ లేదా ప్రసిద్ధ సంస్థ పేరు మీద ఐ పి ఓ (ఇన్నిటిల్ పబ్లిక్ ఆఫరింగ్) వస్తుందంటూ...తక్కువ ధరలో షేర్లు అందుబాటులో ఉన్నాయని,"త్వరగా షేర్లు తీసుకుంటే ఎక్కువ లాభం వస్తుంది" అంటూ వాట్సాప్. టెలిగ్రామ్, ఫేస్బుక్, ఇమెయిల్ ద్వారా లింక్ పంపుతూ.. మోసపూరిత వాగ్దానాలతో చేసి డబ్బు బదిలీ చేయించుకుని మోసం చేశారని పలు ఫిర్యాదులు వస్తున్నాయని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు.మోసం జరిగే విధానంమోసగాళ్లు పెద్ద కంపెనీ ఐ పి ఓ వచ్చిందని నమ్మదగిన ప్రకటనలు, నకిలీ వెబ్ సైట్ లు సృష్టిస్తారు. ఆ లింక్ లేదా ఫారమ్ ద్వారా బ్యాంక్ అకౌంట్ వివరాలు, ఆధార్, పాన్ లేదా యు పి ఐ ద్వారా చెల్లింపులు చేయమని చెబుతారు. డబ్బు బదిలీ చేసిన తర్వాత మోసగాళ్లు వెబ్ సైట్ మూసేసి మాయం అవుతారు.కొన్నిసార్లు నకిలీ షేర్ సర్టిఫికేట్లు లేదా రసీదులు కూడా పంపి మోసం చేస్తారు.జాగ్రత్త సూచనలుఐ పి ఓ పెట్టుబడి పెట్టే ముందు సెబీ లేదా ఎన్ ఎస్ ఇ/బి ఎస్ ఇ అధికారిక వెబ్ సైట్లో లో ఆ కంపెనీ నిజంగా ఐ పి ఓ నమోదు అయిందో లేదో ధృవీకరించుకోవాలి.సోషల్ మీడియా లేదా వ్యక్తిగత మెసేజ్ ల ద్వారా వచ్చిన %భ్రూా% ఆఫర్లను నమ్మవద్దు.ఎవరైనా ముందుగా "అడ్వాన్స్ పేమెంట్" లేదా "రిజిస్ట్రేషన్ ఫీజు" అడిగితే డబ్బు పంపవద్దు.నకిలీ ట్రేడింగ్ ప్లాట్ ఫామ్ మోసంతక్కువ పెట్టుబడితో లాభాలు వస్తాయని సోషల్ మీడియా యూట్యూబ్ వీడియోలు, వాట్సాప్ గ్రూపులు లేదా టెలిగ్రామ్ ఛానెల్ ల ద్వారా "రోజుకు వేలల్లో లాభం", "100% రిటర్న్" అంటూ ప్రకటనలు చేస్తారు.మొదట యాప్ లేదా వెబ్ సైట్లో రిజిస్టర్ చేయమని చెబుతారు.చిన్న మొత్తంలో పెట్టుబడి పెట్టగానే కొంత లాభం చూపించి నమ్మకం కలిగిస్తారు. ఆ తరువాత పెద్ద పెట్టుబడి పెట్టమని ప్రోత్సహిస్తారు.విత్ డ్రా చేయాలంటే "ట్యాక్స్", "సర్వీస్ చార్జ్" పేరుతో డబ్బు అడుగుతారు.చివరికి వెబ్ సైట్ లేదా యాప్ యాక్సెస్ నిలిపివేసి, డబ్బుతో మాయమవుతారు.ట్రేడింగ్ యాప్ లేదా వెబ్ సైట్ సెబీ లేదా ఆర్ బి ఐ వద్ద రిజిస్టర్ అయిందా అని తప్పనిసరిగా చెక్ చేయండి."గ్యారంటీడ్ రిటర్న్స్", "డబుల్ మనీ" అని చెప్పేవారిని నమ్మకండి.సోషల్ మీడియా ద్వారా వచ్చే నకిలీ యాప్లు లేదా వెబ్ సైట్ లను ఉపయోగించకండి.ఎవరైనా వీడియో కాల్ వాట్సాప్ లేదా మెసేజ్ ద్వారా పెట్టుబడి పెట్టమని ఒత్తిడి చేస్తే వెంటనే కాల్ కట్ చేసి పిర్యాదు చేయండి.

# శ్రీ సీతారామ లక్ష్మణ భక్తాంజనేయ

## స్వామి వారి ఆలయం వద్ద భారీ అన్నదానం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పాతచర్ల గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ భక్తాంజనేయ స్వామి వారి ఆలయం వద్ద కార్తీక మాసం సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది.భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న అన్నదానాన్ని దిగ్విజయం చేశారు.ఈ కార్యక్రమంలో విశేషంగా మహిళలకు అరిటాకులో భోజనం వడ్డించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ.మచ్చ వీర్రాజు.అయంగిరి నాగేశ్వరావు.నాంపల్లి సాగర్.కోటి రమేష్. చింతూరి వినోద్.గడ్డం మోనాచారి.ఎడారి శ్రీను.చర్ల మండల ధర్మ రక్షణ కమిటీ. సభ్యులు. చర్ల మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్న సమర్పణ



ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ:పట్టణానికి చెందిన గౌరవ లెక్చరర్ బా శెట్టి నాగరాజు మానవత దృక్పథంతో జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఏరియా ఆసుపత్రి నందు వైద్యం కోసం వచ్చిన ప్రజలకు ఒక పూట ఆకలి తీర్చి మనవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా జనగామ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్,ఉపాధ్యక్షుడు రవి,ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ జనగామ జిల్లా ఆస్పత్రి నందు వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మానవత్వంతో మహా అన్న సమర్పణ కార్యక్రమం నిర్వహించిన బా శెట్టి నాగరాజ్ సర్ కి జనగామ ఫౌండేషన్ టీం తరపున ధన్యవాదాలు తెలియజేశారు.ప్రజలు పుట్టినరోజు పెళ్లిరోజు వేడుకల సందర్భంగా నిరుపేద కుటుంబాలకు ఒక పూట ఆకలిని తీర్చి మానవత్వాన్ని చాటుకోవాలని ప్రతి ఒక్కరూ మీ గ్రామస్థాయి మండల స్థాయి నియోజకవర్గస్థాయిలో భారత్ దేశంలో ఆకలి చావులేకుండా నియంత్రణ లక్ష్యంగా నిరాశ్రయులకు అనాధలకు నిరుపేద కుటుంబాలకు అండగా నిలవాలని మానవత్వంతో దాతలు ముందుకు రావాలని ప్రజలు యువత సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించాలని వేడుకున్నారు.ఈ సేవా కార్యక్రమంలో జనగామ అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యులు సల్ల మహేష్,మద్దెల కార్తీక్,లల్లీ,బింగి నరసింహులు,పండుగ నరేష్ ,నర్సింగ్,ఉల్లెంగుల మణి,మరియు తదితరులు పాల్గొన్నారు.



# వివాహానికి హాజరైన మెదక్ ఎంపీ.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 16: మెదక్ జిల్లా. శివంపేట మండల భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మామిడి నర్సారెడ్డి సునీత దంపతుల కుమార్తె కృష్ణవేణి వివాహానికి మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కౌన్సిల్ మెంబెర్ వెంకన్న గారి కొండలరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, శివంపేట మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి, జిల్లా సీనియర్ నాయకులు ఎరుకలి బిక్షపతి, శ్రీనివాస్ గౌడ్ జిల్లా మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యుగంలోనూ కుల రాక్షసత్వం..!



ప్రేమిస్తే దళితులను సజీవంగా కాల్చేస్తారా?"ఘాతుకులకు ప్రజల ఎదుట ఉరి శిక్ష.. అదే నిజమైన న్యాయం!" బీజేపీ యువనేత పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ డిమాండ్షాద్‌నగర్, నవంబర్ 16 (మన సాక్షి - రంగారెడ్డి జిల్లా ఎడిషన్), దూసుకుపోతున్నా..

మానవ మనసులు ఇంకా పశుత్వం దాటలేదా? అని ప్రశ్నిస్తూ, బీజేపీ యువ నాయకుడు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ ఎల్లంపల్లి దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ (28) సజీవ దహన హత్యపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు."ప్రేమించడం నేరమా? దళితుడైతే ప్రాణం విలువ లేదా? చంద్రశేఖర్ ప్రేమ వివాహం కారణంగా గ్యాంగ్ రాత్రి 10 గంటలకు రాజశేఖర్‌ను ఇంటి ముందు నుంచి లాక్కెళ్లి, చేతికాళ్లు కట్టి, నవాబ్‌పేట అడవుల్లో సజీవంగా కాల్చి చంపింది. ఇది మనిషి పని కాదు.. రాక్షసత్వం!" అని ప్రశాంత్ మండిపడ్డారు.ఇది ప్రేమ కేసు కాదు.. నికృష్టమైన కుల నరమేధం అని ఆరోపించారు. "శిక్ష కూడా హత్య దారుణత్వానికి అనుగుణంగా ఉండాలి. ప్రజల ఎదుట బహిరంగ ఉరి శిక్ష అమలు చేయాలి. అదే బాధిత కుటుంబానికి, దళిత సమాజానికి న్యాయం" అని డిమాండ్ చేశారు.తక్షణ ఆర్థిక సహాయం, ఫాస్ట్ ట్రాక్ కోర్టు విచారణ తప్పనిసరి అని పేర్కొన్నారు. "కుల దురభిమానం సమాజాన్ని నాశనం చేస్తోంది. మనసులు మారకపోతే సమాజం మారదు. న్యాయం జరిగే వరకు పోరాటం ఆపము!" అని స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఈ కేసు చర్చనీయాంశమైంది. దళిత సంఘాలు ఆందోళనలు తీవ్రతరం చేస్తున్నాయి. నిందితుల అరెస్ట్‌కు డిమాండ్ పెరుగుతోంది. గ్రామంలో ఉద్రిక్తత కొనసాగుతోంది. పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. ప్రభుత్వం తక్షణం స్పందించాలని సామాజిక వర్గాలు కోరుతున్నాయి.

# కుల రోగం రూపంలో రాక్షస హత్య..!

నిందితులకు బహిరంగ ఉరి శిక్ష తప్పదు!!!"పోలీస్ నిర్లక్ష్యం వల్లే దళిత యువకుడి సజీవ దహనం" బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ ఆవేదనషాద్‌నగర్, నవంబర్ 16 (ప్రజా గొంతుక - రంగారెడ్డి జిల్లా ఎడిషన్) ఆధునిక యుగంలోనూ కులం అనే రోగం మనుషులను రాక్షసులుగా మారుస్తోందా? అని ప్రశ్నిస్తూ, బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, న్యాయవాది దొడ్డి శ్రీనివాస్ ఎల్లంపల్లి దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ (28) హత్యను తీవ్రంగా ఖండించారు."చంద్రశేఖర్ ప్రేమ వివాహం కారణంగా గ్యాంగ్ రాత్రి 11 గంటలకు రాజశేఖర్‌ను కిడ్నాప్ చేసి, నవాబ్‌పేట అడవుల్లో



పెట్రోల్ పోసి సజీవంగా కాల్చి చంపింది. ఇది కుల నరమేధం మాత్రమే కాదు.. మానవత్వానికి అవమానం!" అని శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు.హత్యకు ముందు కుటుంబం 100 నంబర్‌కు ఫిర్యాదు చేసినా పోలీసులు స్పందించకపోవడం దారుణమని ఆరోపించారు. "దళితులకు పోలీసు రక్షణ లేదా? నిర్లక్ష్యం వల్లే ఈ దురంతం. నిందితులను తక్షణం అరెస్టు చేసి, ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారించి, బహిరంగంగా ఉరితీయాలి!" అని డిమాండ్ చేశారు.ఈ హత్య సమాజంలో కుల వివక్ష ఉనికిని నిరూపిస్తోందని, అన్ని రాజకీయ పార్టీలు, హిందూ సంఘాలు, దళిత-బీసీ-ఎస్టీ సంఘాలు పార్టీలకతీతంగా ఎల్లంపల్లికి తరలివచ్చి ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. బీఎస్పీ నాయకులు గ్రామానికి బయలుదేరుతున్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఈ ఘటన చర్చనీయాంశమైంది. పోలీస్ నిర్లక్ష్యంపై ఆగ్రహంవ్యక్తమవుతోంది. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని సామాజిక వర్గాలు ఒత్తిడి పెంచుతున్నాయి.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# నిందితులను ప్రజల ముందు కాల్చి చంపాలి..!



కుల హంకార హత్యకు బహిరంగ శిక్షే ఏకైక న్యాయం!"సజీవ దహనం చేసిన రాక్షసులకు మరణదండన తప్పదు" షాద్‌నగర్ ఎస్సీ సెల్ నాయకుడు ఎర్రోళ్ల జగన్ ఆగ్రహంషాద్‌నగర్, నవంబర్ 16 (ప్రజా గొంతుక – రంగారెడ్డి జిల్లా ఎడిషన్)రంగారెడ్డి జిల్లా ఎల్లంపల్లి గ్రామంలో జరిగిన కిరాతక కుల హత్య కేసు సమాజాన్ని కుదిపేస్తోంది. నిర్దోష దళిత యువకుడు లిఎర్ర రాజశేఖర్ (28)లిను కుల దురహంకారంతో అపహరించి, చేతులు–కాళ్లు గుత్తలు కట్టి, నవాబ్‌పేట అడవుల్లో పెట్రోల్ పోసి సజీవంగా కాల్చి చంపిన నిందితులను బహిరంగ ప్రదేశంలో ప్రజల ఎదుట కాల్చి చంపాలని షాద్‌నగర్ ఎస్సీ సెల్ నాయకుడు ఎర్రోళ్ల జగన్ డిమాండ్ చేశారు."ఇది సాధారణ హత్య కాదు.. కుల నరమేధం! తమ్ముడు చంద్రశేఖర్ ప్రేమ వివాహం కారణంగా అమ్మాయి తండ్రి నేతృత్వంలోని గ్యాంగ్ రాత్రి 11 గంటలకు రాజశేఖర్‌ను ఇంటి ముందు నుంచి లాక్కెళ్లి, శివారు ప్రాంతంలో కట్టేసి, అడవుల్లో ఈ దారుణానికి పాల్పడింది. ప్రత్యక్ష సంబంధం లేని నిర్దోషిని ఎంచుకుని చంపడం కుల రాక్షసత్వం!" అని జగన్ మండిపడ్డారు.బహిరంగ శిక్ష ఇవ్వకపోతే సమాజంలో న్యాయ భయం ఎలా పుట్టుతుందని ప్రశ్నిస్తూ, వెంటనే పీడీ యాక్ట్ అమలు, ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ, బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. "కుల హంకారం అణగదొక్కే వరకు మా పోరాటం కొనసాగుతుంది" అని హెచ్చరించారు.ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపగా, దళిత సంఘాలు ఆందోళనలు ముమ్మరం చేశాయి. నిందితుల తక్షణ అరెస్ట్‌కు డిమాండ్ బలపడుతోంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా, గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని సామాజిక వర్గాలు ఒత్తిడి తెస్తున్నాయి.



# నూతన గృహప్రవేశ శుభకార్యానికి హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

కేశంపేట మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి సోదరుని ఇంటి ప్రవేశంషాద్‌నగర్. నవంబర్ 16(ప్రజా గొంతుక ) షాద్‌నగర్ నియోజకవర్గంలోని కేశంపేట మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ తలసాని వెంకట్ రెడ్డి సోదరుడు సుదర్శన్ రెడ్డి నూతన గృహప్రవేశ శుభకార్యం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.. సుదర్శన్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. కొత్త ఇంటి ప్రవేశం కుటుంబానికి కొత్త ఆనందాలు, సమృద్ధిని తెచ్చిపెట్టాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో కేశంపేట మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, పాపిరెడ్డిగూడ మాజీ సర్పంచ్ తాంద్ర విష్ణువర్ధన్ రెడ్డి, ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులు, లేమామిడి మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్, బీఆర్ఎస్ నాయకులు గోగు వెంకట్ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పత్తి రైతులను కేంద్ర ప్రభుత్వం దోపిడీ చేస్తుంది

ఎండి జహంగీర్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులువలిగొండ నవంబర్ 16 ప్రజా గొంతుక ప్రతినిధి కిసాన్ కపాస్ పేరుతో పత్తి రైతులను కేంద్ర ప్రభుత్వం దోపిడీ చేస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి జహంగీర్ అన్నారు ఆదివారం వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో గ్రామీణ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన జహంగీర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పత్తి దిగుమతి పై సుంఖాన్ని 11 శాతానికి తగ్గించి దేశ పత్తి రైతులను తీవ్రంగా నష్టపరిచేందుకు కిసాన్ కపాస్ పేరుతో సిసిఐ కొనుగోలు కేంద్రం ద్వారా ఎకరానికి కేవలం 7 క్వింటాళ్లు పత్తిని కొనుగోలు చేయాలని నిబంధన విధించడం వల్ల దేశంలో 50 లక్షల మంది రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రైతులను దళారీలకు పత్తిని అమ్మాలంటూ ప్రోత్సహించడం లాంటిదని దీంతో ప్రభుత్వం మరియు రైతులు లబా పడకుండా దళారులకు లాభాలను చేకూర్చే విధంగా ఉందన్నారుఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మద్దెల రాజయ్య గణపతి రెడ్డి కొమ్మిడి లక్ష్మారెడ్డి వాకిటి వెంకటరెడ్డి మారబోయిన నరసింహ కవిడే సురేష్ వేముల నాగరాజు దొడ్డి బిక్షపతి యాదయ్య చంద్రయ్య సత్తిరెడ్డి ఆనందం అమరేందర్ ముత్తయ్య రాములు రఘునాథరెడ్డి శ్రీకాంత్ వేముల జ్యోతి బాబు విష్ణు తదితరులు పాల్గొన్నారు

# శంషాబాద్ శ్రీ అయ్యప్ప ఆలయంలో అన్నదానానికి శ్రీకారం





నవంబర్ 16 నుండి డిసెంబర్ 26 వరకు నిరంతర అన్నప్రసాద వితరణ రాష్ట్ర నాయకుడు గణేష్ గుప్తా ఉద్ఘాటన భక్తులు, దాతల సహకారం కోరిన సేవా సమితిశంషాబాద్ (ప్రజా గొంతుక): శంషాబాద్‌లోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రతి ఏటా నిర్వహించే అన్నదాన మహోత్సవానికి ఈ ఏడాది ఘనంగా శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలోని ప్రముఖ నాయకులు, అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు గణేష్ గుప్తా కార్యక్రమాన్ని ప్రారంభించి, భక్తుల సేవలో పాలుపంచుకోవాలని ఆహ్వానించారు. నవంబర్ 16 నుండి డిసెంబర్ 26 వరకు 41 రోజుల పాటు నిర్విరామంగా అన్నప్రసాదం అందనుంది.ఆలయ ప్రాంగణంలో జరిగిన ఉద్ఘాటన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారి దర్శనం తర్వాత అన్నప్రసాద వితరణ ఆరంభమైంది. సేవా సమితి సభ్యులు, దాతలు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరై కార్యక్రమ విజయానికి శుభాకాంక్షలు తెలిపారు. శబరిమల యాత్రికులు, స్థానిక భక్తులు, పేదలకు అన్నదానం అందేలా ఏర్పాట్లు చేశామని సమితి నాయకులు పేర్కొన్నారు.అన్నదాన నిర్వహణలో ఆలయ ట్రస్ట్ బోర్డు, సేవా సమితి సభ్యులు రోజువారీగా బృందాలుగా విధులు నిర్వహిస్తారు. తాజా కూరగాయలు, నాణ్యమైన పదార్థాలతో ప్రసాదం తయారు చేస్తారు. మధ్యాహ్నం 12 గంటల నుండి 2 గంటల వరకు వితరణ జరుగుతుంది. ఆలయంలో ప్రత్యేక పూజలు, భజనలు, హారతులు కూడా ఉంటాయి.సహకారం అందించాలనుకునే భక్తులు, దాతలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారవేత్తలు ఆలయ కమిటీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు. ధాన్యం, కూరగాయలు, నిత్యావసరాలు, ఆర్థిక సాయం ఏ రూపంలోనైనా స్వీకరిస్తామని సమితి తెలిపింది. ఇప్పటికే అనేక మంది దాతలు రోజువారీ స్పాన్సర్‌షిప్‌లు ఇస్తున్నారు.ఈ సందర్భంగా గణేష్ గుప్త మాట్లాడుతూ "అయ్యప్ప స్వామి భక్తుల సేవలో భాగంగా ప్రతి ఏటా నిర్వహించే అన్నదాన కార్యక్రమం భక్తుల ఆశీస్సులతో విస్తృతంగా జరుగుతోంది. ఈసారి నవంబర్ 16 నుండి డిసెంబర్ 26 వరకు 41 రోజుల పాటు నిర్విరామంగా అన్నప్రసాదం అందిస్తాం. శబరిమల యాత్ర సీజన్‌లో లక్షలాది మంది భక్తులు ఇక్కడి నుండి ప్రయాణమవుతారు.వారికి శక్తినిచ్చే అన్నదానం మా బాధ్యత. దాతలు ముందుకు వస్తే మరింత మందికి సేవ చేయగలుగుతాం. అన్నదానం మహాదానం %–% దీనిలో భాగస్వాములు కావాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాం. ప్రతి ఒక్కరూ తమ వంతు సాయం అందించి, స్వామి కృపకు పాత్రులు కావాలి. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో సేవా భావం మరింత విస్తరిస్తుందని ఆశిస్తున్నాం. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ఈ మహోత్సవం విజయవంతం కావాలని ప్రార్థిస్తున్నాం. స్వామీ శరణం అయ్యప్ప!" అని ఉత్సాహంగా పిలుపునిచ్చారు.

# మీడియా స్వేచ్ఛ, అదుపుకు స్వచ్ఛందంగా పనిచేసే ప్రెస్ కౌన్సిల్ అవసరం



ప్రజా గొంతుక డెస్క్ (నవంబర్ 16): హైదరాబాద్,16-11-2025. నేడు మీడియా స్వేచ్ఛ తోపాటు మీడియాను అదుపు చేయడానికి ప్రభుత్వ ఆజమా యిషీ లేని ప్రెస్ కౌన్సిల్ లాంటి వ్యవస్థలు అత్యంతఆవశ్యకమని సీనియర్ సంపాదకులు దేవులపల్లి అమర్ అన్నారు. నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమి ఆడిటోరియంలో సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ మీడియా అకాడమి సంయుక్త ఆధ్వ ర్యంలో జాతీయ పత్రికా దినోత్సవం (నేషనల్ ప్రెస్ డే) కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం దేవులపల్లి అమర్ మాట్లాడుతూ, సమాజంలో మీడియా పేరుతో జరుగుతున్న దుష్ప్రయోగాలను ఎండగట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేసారు. వర్కింగ్ జర్నలిస్టులు, వార్తా పత్రికలు, చట్టాలు ఏలా రూపొందించాలో ఆనాటి ప్రధానమంత్రి జవహార్ లాల్ నెహ్రూ సూచనల మేరకు దేశంలో మొదటి ప్రెస్ కమీషన్ తోపాటు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను 1966 నవంబర్ 16న ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ప్రెస్ కౌన్సి ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన రోజునే జాతీయ పత్రికా దినోత్సవం (నేషనల్ ప్రెస్ డే) నిర్వహించుకోవడం ఆనావాయితిగా వస్తుందన్నారు. అందులో భాగంగా నేడు మనం ఈ రోజు సమావేశం ఏర్పాటు చేసుకుని ఆందరం ఒకే వేదికపై కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అదే విధంగా అందరికి నేషనల్ ప్రెస్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. కొన్ని పత్రికలు, ఛానాల్స్ యాజమాన్యాలు మీడియా చట్టాలు, నైతిక నియామావళిని పాటించకపోవడం వలన, తప్పుడు వార్తలు ప్రచురించడం, ప్రసారం చేయడం వల్ల మీడియా మొత్తాన్ని దూషిస్తున్నారు. దీనిని అరికట్టాలంటే మీడియా సంస్థలు, సంఘాలు అన్ని ఒక తాటిపై వచ్చి మనపై ఉన్న అభద్రతాభావాన్ని తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. అదే విధంగా సోషల్ మీడియా నియంత్రణకు చట్ట పరంగా సరియైన మార్గదర్శకాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించాలని ఆయన కోరారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నివారణకు ప్రభుత్వం తరుపున తగిన చర్యలు తీసుకోవాలన్నారు. భారత ప్రభుత్వం ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను మీడియా కౌన్సిల్ ఇండియా మార్చే విధంగా అన్ని మీడియా సంస్థలు, జర్నలిస్టుల సంఘాలు, రాష్ట్ర ప్రభుత్వం, మీడియా అకాడమి కృషి చేయాలన్నారు. గత రెండేళ్లుగా భారత ప్రెస్ కౌన్సిల్ కు పాలక వర్గాన్ని నియమించలేదని, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పాలక వర్గాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. దీని ద్వారా పత్రికా స్వేచ్ఛ, నైతికత, జవాబుదారితనం, బాధ్యతలు మొదలగునవి పర్యవేక్షిస్తూ, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు తప్పు చేస్తే మీడియాపై చర్యలు తీసుకునే అధికారం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రా యపడ్డారు. జర్నలిస్టుల సంఘాల ప్రతినిధులు మారుతి సాగర్, మాజీద్, బసవ పున్నయ్య, రమణారావు, రంగసాయి, యూసుఫ్ బాబు, రమణ కుమార్, సువర్ణ, తదితరులు నేషనల్ ప్రెస్ డే సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమానికి తమ సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి సమాచార పౌర సంబంధాల శాఖ అడిషనల్ డైరెక్టర్ డి.ఎస్. జగన్ అధ్యక్షత వహించగా, జాయింట్ డైరెక్టర్ కే. వెంకట రమణ, మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, అధికారులు, జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజం లో మీడియా పాత్ర చాలా ముఖ్యమైనది

-దేశంలో అన్ని ప్రాంతాలకు మారు మూల ప్రాంతాలకు నేడు సమాచారం క్షణాల్లోఅందు తుంది ఇదంతా మీడియా మిత్రులు చేస్తున్న కృషి అందుకే మీడియా మిత్రులందరికీ జాతీయ పత్రికా దినోత్సవశుభాకాంక్షలుభారతదేశంలోనవంబర్ 1956లో, మొదటి ప్రెస్ కమిషన్ జర్నలిజం యొక్క నైతిక తను చాటడానికి మరియు దానిని సరిగ్గా నిర్వహిం చడానికి చట్టబ ద్ధమైన అధికారం కలిగిన కమిటీ లేదా సంస్థను ఏర్పాటు చేయాలని ఊహించింది. అదనంగా, అన్ని ప్రెస్ సంస్థలతో తగిన సంబంధాన్ని కొనసాగించడానికి మరియు ప్రెస్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్క రించడానికి సరైన నిర్వహ ణ సంస్థ అవసరమని కమిషన్ గ్రహించింది.ఆ విధంగా, పది సంవ త్సరాల తరువాత, నవంబర్ 1966లో, భారత మీడియా మరియు ప్రెస్ యొక్క సరైన పనితీరును పర్యవేక్షిం చడానికి, రిపోర్టింగ్ నాణ్యతను తనిఖీ చేయడానికి జస్టిస్ %జీ=% ముధోల్కర్ నేతృత్వంలో %ూజ×% లేదా ప్రెస్ కమి షన్ ఆఫ్ ఇండియా ఏర్ప డిం ది. ప్రెస్ మరియు మీడియా ఎటు వంటి ప్రభావం లేదా బాహ్య కార కాలచే ప్రభావితం కాకుండా చూసు కోవడం %ూజ×% యొక్క పని. జూలై 4న ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండి యా స్థాపించబడిన తర్వాత, అది నవం బర్ 16 నుండి పనిచేయడం ప్రారం భించింది. సంస్థ స్థాపన జ్ఞాపకార్థం, ఈ రోజును భారత జాతీయ పత్రికా దినోత్సవంగాజరుపుకుంటాముజాతీయ పత్రికా దినోత్సవాన్ని జరుపు కోవడానికి, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండి యా భారతీ య పత్రికలు ఎదు ర్కొంటున్న బహుళ సమస్యలను లేవనెత్తడా నికి మరియు వివిధ విషయాలపై పౌరులకు మరింత అవగాహన కల్పించడానికి వివిధ సెమినార్లు మరియు వర్క్‌షాప్‌లను ఏర్పాటు చేస్తుంది. సమాచార హ క్కు చట్టం (%=ు×%) చట్టం , వివిధ రకాల సంక్షో భాలను ఎదుర్కొంటు న్నప్పుడు మీడియా పాత్ర మరియు విధానం, పౌరులను మరింత అవ గాహన కల్పించడంలో వారి ప్రాథ మిక విధుల భావనను ప్రోత్సహిం చడం మరియు చివరకు, సంక్షోభ సమ యాల్లో పౌరులకు సరైన చర్యలను తెలియజేయడం వంటి అంశాలపై సెమినార్లు మరియు వర్క్‌షాప్‌లునిర్వహించబడతాయి.దేశంలో స్వేచ్ఛాయుతమైన మరి యు న్యాయమైన మీడియాయొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవ గాహన కల్పించడం మీడియా ఉద్దే శ్యం మరియు బాధ్యత గురించి స్పష్టమైన దృష్టిని కలిగి ఉండేలా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. స్వేచ్ఛాయుతమైన మరియు బాధ్యతాయుతమైన పత్రికా రంగాన్ని గౌరవించడానికి, దాని ప్రాముఖ్యతను ఎత్తి చూపడానికి, ప్రజాస్వామ్యంలో పత్రికా రంగం ఒక ముఖ్యమైన స్తంభంగా భావించ బడుతుంది.ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా: ఈ దినోత్సవం, పత్రికల నైతిక ప్రమాణాలను కాపాడటం దీని యొక్క ప్రాముఖ్యత. -మీ బంట్రోతు రామాంజనేయులు%హీూ, హీూ, దీ.వం%, సద్దలోనిపల్లి గ్రామం, మల్దకల్ మం, జోగులాంబ గద్వాల జిల్లా



RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 17 నవంబర్ 2025



# పద్మశాలి కులస్తుల కార్తీకమాసం వనభోజనాల కోసం సమావేశం

కుత్బుల్లాపూర్ నవంబర్ 16 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రానున్న కాలంలో గాజులరామారం పద్మశాలి సంఘం మరింత బలోపేతం చేయడానికి పార్టీలకు అతీతంగా కృషి చేస్తామని పలువురు సంఘం నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఆదివారం రోజున జరిగిన గాజులరామారం డివిజన్ పద్మశాలి సంఘం కుల బంధువుల సమావేశం గాజులరామారం డివిజన్లోని మల్లారెడ్డి నగర్ ఫేస్ 1 రోడ్ నెంబర్ 5 లో గల తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు కస్తూరి బాలరాజు సగృహంలో జరిగింది.రాజకీయ పార్టీలకు అతీతంగా గాజులరామారం పద్మశాలి సంఘమును అభివృద్ధి చేయడానికి అందరు కృషి చేయాలనీ కోరారు. అన్ని పార్టీల సహకారంతో ముందుకు సాగాలని సభ్యులు సూచించారు.నవంబర్ 19వ తేదీన గాజులరామారం పద్మశాలి సంఘంఆధ్వర్యంలో కార్తీక మాసం వన భోజనాలు ఏర్పాటు చేయాలని సమావేశంలో తీర్మానించారు.రానున్న కాలంలో మార్కండేయ భవనం తో పాటు మార్కండేయ ఆలయం ఏర్పాటుకు సంఘం ఆధ్వర్యంలో లో కృషి చేయాలని సభ్యులు అభిప్రాయాలు తెలియజేసారు.పద్మశాలి కార్తీకమాసం వనభోజనాల కార్యాక్రమాన్ని పద్మశాలి కుల బంధువులందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# అచ్చంపేటలో శ్రీ సత్యనారాయణ

## స్వామి వ్రతం లక్ష దీపారాధన ఘనంగా

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- పవిత్ర కార్తీకమాసం సందర్భంగా అంజనీమాత సేవాసమితి ఆధ్వర్యంలో అచ్చంపేట ఉత్తర కోనేరు శ్రీ ఆంజనేయ అయ్యప్పస్వామి దేవాలయంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం,లక్ష దీపారాధన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసన సభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరయ్యారు. ప్రత్యేక పూజల అనంతరం దేవాలయ ప్రాంగణం, కోనేరు పరిసరాలు, దేవాలయ మెట్లు లక్షాది దీపాలతో వెలిగిపోయి అద్భుతమైన దృశ్యాన్ని సృష్టించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రజలు భక్తి ఆధ్యాత్మిక భావనను అలవరచుకోవాలని సూచించారు. దేవాలయ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత దసరా ఉత్సవాల సందర్భంగా ఇచ్చిన ఐమాక్స్ లైట్ల ఏర్పాటు హామీని త్వరలోనే నెరవేర్చుతానని తెలిపారు.ఎమ్మెల్యేకు సేవాసమితి సభ్యులు శాలువా కప్పి సన్మానం చేశారు. వందలాది భక్తులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్, నగర పాలక చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంతటి మల్లేష్ తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే అంజనీమాత సేవాసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు మండికారి బాలాజీ, అధ్యక్షురాలు రాజపుత్ర సునీతాబాయి, గోరక్షా ప్రముఖ్ రంగినేని రవీందర్ గురుస్వామి, విష్ణు పారాయణ సమితి సభ్యులు పాపిశెట్టి అశోక్, కొత్త విజయ్‌కుమార్, శ్రీనివాస చారి తదితరులు కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.సభ్యులు హేమలత, కృష్ణవేణి, మంగమ్మ, చంద్రకళ, లక్ష్మీబాయి, సంగీతాబాయి, సంధ్యా బాయి, దుర్గా, కవిత, హైమావతి, జ్యోతి, పద్మ, మాధవి, రాజేశ్వరి, మంజుల, శైలజ, గంగాబాయి, నిఖిత, అశ్విత తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సమితి సభ్యులు ఆంజనేయులు, జగదీష్ గౌడ్, గురుస్వామి, ప్రమోద్, గోపి చారి, దాస నాగరాజు గురుస్వామి, లక్ష్మీకాంత్, శేఖర్ తదితరులు కార్యక్రమం విజయవంతం చేశారు.



## అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన

# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్(ప్రజా గొంతుక న్యూస్) శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో తేదీ 16.11.2025 రోజు నుండి తేదీ 11.1.2026 వరకు అయ్యప్ప దీక్షపరులకు నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో దాతలు సహకారంతో నిర్వహిస్తున్నామని దేవాలయ కమిటీ వారి తెలియజేశారు. ఆదివారము రోజు శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద నైవేద్యాన్ని దేవుడికి సమర్పించడం జరిగింది. దేవాలయంలో అన్న ప్రసాద వితరణ దాతలుగా చెవ్వగొని వెంకటేష్ గౌడ్ దంపతులు వారి కుమార్తె భవ్య శ్రీ పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప భక్తులకు అన్నప్రసాద్ వితరణ కార్యక్రమం నిర్వహించారు.శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి పాల్గొన్న ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, బొబ్బిళ్ళ మురళి గురుస్వామి వ్యవస్థాపక అధ్యక్షులు,దేవాలయ కమిటీ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ స్వామి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నరసింహ గౌడ్, మోగుదాల రమేష్ గౌడ్, కంచరకుంట్ల వెంకటరెడ్డి గురుస్వామి, చింతల సాయిలు, అంతటి రాము గౌడ్, వెలగా రాజశేఖర్ రెడ్డి గుండు మల్లయ్య గౌడ్, తిరుపతి రవీందర్, బాబా షరీఫ్, ఎస్కే జానిబాబు, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, పెద్ద గోనీ రమేష్ గౌడ్, చెనగోనిఅంజయ్య గౌడ్, బత్తుల శ్రీశైలం గౌడ్ మంచి కంటి భాస్కర్, సోమవరపు సత్తయ్య, కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుజ్జుల రవీందర్ రెడ్డి బోడిగే బాలకృష్ణ గౌడ్, పస్తం గంగా రాములు గుర్రం వెంకటేశం,తూర్పాటి శంకర్ గురుస్వామి, సుక్క సుదర్శన్ స్వామి, గుత్తికొండ సుధీర్, మోపర్తి దేగేశ్వరరావు, కిలారి వెంకటరమణ, దేవాలయ అర్చకులు ఓంకార్ శాస్త్రి అయ్యప్ప దీక్షాపరులు తదితరులు పాల్గొన్నారు.



## బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ ను సన్మానించిన శ్రీ

# బాలాజీ రామకృష్ణ దేవాలయ కమిటీ

చౌటుప్పల్(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండలం వలిగొండ రోడ్డు లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వాములు మరియు,భక్తుల సౌకర్యార్థం చౌటుప్పల్ పట్టణ కాంగ్రెస్ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ తన సొంత నిధులతో వేయించిన బోరు వేయించారు అలాగే దేవాలయం ముందు షెడ్డుకు విరాళంగా ధనరూపేన సహకారం అందించినందుకు దేవాలయ కమిటీ సభ్యులచే ప్రత్యేక సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది.సన్మాన కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు నాగిల రామచంద్రం ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్ రెడ్డి కోశాధికారి ఎలుక రాజు నాగరాజు,ఉపాధ్యక్షులు. ఉప్మాగుల శ్రీనివాస్ గౌడ్. తోర్పునూరి నరసింహ గౌడ్ గట్టు పవన్ నక్కెరగంటి శ్రీశైలం.చెవగోని మహేష్ గౌడ్. ఉదరి యాదయ్య, జక్కర్తి శేఖర్.ఉదరి మారయ్య.దేవాలయ గౌరవ సలహాదారులు బత్తుల శ్రీశైలం గౌడ్.సలహాదారులు అన్నమోని గోవిందరాజు.ఆలయ ప్రధానార్చకులు బ్రహ్మశ్రీ.పి.సంతోష్ కుమార్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు



# 42% రిజర్వేషన్లు అమలు చేయడానికి కేంద్రం చట్టం చేయాలి

రన్ ఫర్ సోషల్ జస్టిస్ మార్నింగ్ వాక్ లో సాయిని యాదగిరివలిగొండ నవంబర్ 16 ప్రజా గొంతుక ప్రతినిధి బీసీలకు రావలసిన 42% రిజర్వేషన్లు అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం చట్టం చేయాలని బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి అన్నారు ఆదివారం రన్ పర్ సోషల్ జస్టిస్ మార్నింగ్ వాకర్స్ తో కలిసి ఆయన మాట్లాడుతూ అన్నారు ఆదివారం ఉదయం వలిగొండ మండల కేంద్రంలో న్యూ బస్టాండ్ నుండి హైస్కూల్ వరకు నిర్వహించిన మార్నింగ్ వాక్ లో ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో బిసి సంఘం పట్టణ అధ్యక్షులు నానచర్ల రమేష్ నాయకులు పబ్బుసురేందర్ కాసుల వెంకన్న పబ్బు వెంకటరమణ బత్తిని బిక్షపతి పబ్బు శివ మారగోని బాలయ్య కౌడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే





ప్రజా గొంతుక న్యూస్,చిన్నంబావి, నవంబర్ 16:-చిన్నంబావి మండలంలోని గడ్డ బసవపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు భాస్కర్ రెడ్డి,కి రోడ్డు ప్రమాదం జరుగిందని తెలుసుకొని పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పడం జరిగింది. అదేవిధంగా బెక్కెం గ్రామానికి చెందిన విష్ణు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. అదే గ్రామానికి చెందిన వెంకటస్వామి అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకుని వారి కుటుంబలకు ధైర్యం చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు ఉమ్మడి మండలాల ఇన్చార్జి గోవిందు శ్రీధర్ రెడ్డి, గజ్జె ఈదన్న యాదవ్, వడ్డేమాన్ రామకృష్ణ, వెలగొండ శరత్ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






# టీపొడితో జర్నలిజం చిత్రం వేసిన రామకోటి రామరాజు

హైదరాబాద్ నవంబర్ 16 ( ప్రజా గొంతుక )జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా గన్ను కన్న పెన్ను గొప్పదని ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్ల కదలిక అని టీ పొడిని ఉపయోగించి అరచేతిలో కలం, మైకు పట్టుకునే అరుదైన చిత్రం చిత్రించి నిప్పు లాంటి నిజాన్ని ప్రపంచానికి తెలియజేసే విలేకర్లకు ఈ చిత్రం అంకితం ఇచ్చారు. భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తి రంగంలోనూ, కళా రంగంలోనూ అన్ని విధాలా ప్రోత్సహించి నేడు రామకోటి నామాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రతి రోజు లక్షల మంది భక్తులు చదువు రాకపోయినా కూడ కోట్లాది సంఖ్యలో రామ నామాలను లిఖిస్తున్నారంటే దానికి మూల కారకులు నన్ను ఇంతగా అభిమానించిన నా ఆత్మీయ పాత్రికేయులే అన్నారు. అందుకే వారికి నాలో ఉన్న కళకు పదును పెట్టి చిత్రం చిత్రించి వారికి అంకితం ఇచ్చానని తెలిపారు.



# సుంకిశాలలోశ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణం

వలిగొండ నవంబర్ 16 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో డాక్టర్ పైళ్ళ మల్లారెడ్డి సాధన యు.ఎస్.ఎ వారి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం నేడు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు సేకరించాలని ఆలయ కమిటీ ఆలయ అర్చకులు తెలిపారు.

## లక్కారం చెరువులో ఉచిత చేప పిల్లల ను వదిలిన

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) యాదాద్రి భువనగిరి జిల్లాచౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని లక్కారం చెరువులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో 90వేల చేప పిల్లలను చెరువులో వదిలిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి రాజారం,జిల్లా మత్స్య సహకారం సంఘాల అధ్యక్షులు పాశం సంజయ్ బాబు,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి,మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ,బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్,కొయ్యడ సైదులు గౌడ్,మొగుదాల రమేష్, పెద్ద ఎత్తున మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## థర్డ్ ఆఫీసర్ గా పదోన్నతి పొందిన త్రివేణి స్కూల్ పి.ఈ.టి శ్యాంసింగ్ ను ఘనంగా సత్కరించిన ఎన్ సి సి కల్నల్ అధికారులు




ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం మహారాష్ట్రలోని నాగపూర్ జిల్లాలోని కాంప్టి పట్టణంలో ఆఫీసర్ ట్రైనింగ్ అకాడమీలో ఎన్ సి సి మరియు పి .ఆర్ .సి.ఎన్ కోర్సు పూర్తి చేసి థర్డ్ ఆఫీసర్ గా పదోన్నతి పొందిన త్రివేణి స్కూల్ పిఈటి శ్యామ్ సింగ్‌ను నిన్న జరిగిన విశిష్ట పదోన్నతి కార్యక్రమం లో సత్కరించడం జరిగింది. సీనియర్ అధికారులు, సహచరులు, కుటుంబ సభ్యులు మరియు స్నేహితులు హాజరైన ఈ కార్యక్రమం శ్యామ్ సింగ్ యొక్క ఆదర్శవంతమైన ఎన్ సి సి కెరీర్‌లో ఒక ముఖ్యమైన మైలురాయిని గుర్తించింది. సైనిక సంప్రదాయం మరియు గర్వంతో నిండిన ఈ వేడుకలో, శ్యామ్ సింగ్ అధికారికంగా వారి ర్యాంక్ చిహ్నాన్ని ధరించారు. ర్యాంక్‌ను 11(టీ ) బి ఎన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎస్‌కె. బధ్ర గారు మరియు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కల్నల్ నవీన్ యాదవ్ గారు గర్వంగా అందచేశారు .తమపై ఉంచిన నమ్మకానికి శ్యామ్ సింగ్ కృతజ్ఞతలు తెలిపారు మరియు దేశానికి అత్యంత అంకితభావంతో సేవ చేయాలనే వారి నిబద్ధతను పునరుద్ఘాటించారు. "ఎక్కువ బాధ్యతను అప్పగించడం చాలా గౌరవంగా ఉంది" అని శ్యామ్ సింగ్ అన్నారు. ఈ సత్కారం గురించి శ్యాంసింగ్ మాట్లాడుతూ "నా ఉన్నతాధికారులు, స్కూల్ యాజమాన్యం, సహచరులు మరియు కుటుంబ సభ్యుల మద్దతుకు నేను చాలా కృతజ్ఞుడను మరియు భారత సైన్యం యొక్క గౌరవనీయమైన సంప్రదాయాలు మరియు లక్ష్యాలకు తోడ్పడటం కొనసాగించాలని నేను ఎదురుచూస్తున్నాను అని తెలియజేశారు. ఎన్ సి సి థర్డ్ ఆఫీసర్ గా పదోన్నతి పొందిన శ్యాంను త్రివేణి స్కూల్లో జరిగిన ఒక కార్యక్రమంలో త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేందర్ చౌదరి గారు అభినందించారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై వెంకటేశ్వర రావు గారు సి ఆర్ ఓ మురళీకృష్ణ గారు వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న గారు మరియు క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భలే.. కృష్ణుడి కమనీయ గానాల విందు!




ఆద్యంతం పసందుగా సాగిన 'భలే కృష్ణుడి' గానామృతంసూపర్ స్టార్ కృష్ణకు శ్రీ సరస్వతి కళాపీఠం ఘన నివాళిషాద్‌నగర్, నవంబర్ 16 (ప్రజా గొంతుక):సూపర్ స్టార్ కృష్ణ సినిమాల అద్భుత గీతాలకు అంకితంగా శ్రీ సరస్వతి కళాపీఠం (ఎస్ఎస్‌కేపీ) ఆధ్వర్యంలో జరిగిన 'భలే కృష్ణుడి గానామృతం' కార్యక్రమం ఆద్యంతం సంగీతాభిమానులను మంత్రముగ్ధులను చేసింది.విజయవాడ ఘణా ఘన సుందరా%ౌ% నుంచినమస్తే సుస్వాగతం%ౌ% విశాల గగనంలో చందమామ%ౌ%చాంగు భళా బాగుంది కదా తమ జోరు%ౌ% వరకు ప్రతి పాటకు ప్రేక్షకులు చప్పట్లతో స్పందించారు.కృష్ణ పాటలకు సరికొత్త ప్రాణం పోసిన గాయకులుఈల గాన కోకిల రోజా మధిర, జర్నలిస్టు-గాయకుడు లిఎం.డి. ఖాజా పాషా (కేపీ)లితో పాటు రత్న కుమారి, రమణి, మాధవి, శ్రీరాణి, జనశ్రీ రెడ్డి, రామానంద, ప్రసాద్, కృష్ణ విహారి, మోహన్, ప్రణయ్, చిరంజీవి, క్రాంతి, ప్రేమ్ రాజ్ మొదలైన కళాకారులు పలువురు కృష్ణ పాటలను ఆలపించి అభిమానులను అలరించారు.కృష్ణ సేవలను కొనియాడిన ప్రముఖులుకార్యక్రమానికి ముఖ్య అతిథులుగాఎండి ఖాదర్ గోరి (కృష్ణ మహేష్ ప్రజాసేన జాతీయ అధ్యక్షులు),మాజీ కార్పొరేటర్ దిడ్డి రాంబాబు,సినీ నిర్మాత సిరాజ్,పద్మాలయ స్టూడియో పిఆర్‌ఓ శర్మ,విజయవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు భావనారాయణ,పరుచూరి విజయలక్ష్మి, ప్రసూనతో పాటు హైదరాబాద్%–%సికింద్రాబాద్ నుంచి వచ్చిన కృష్ణ అభిమానులు పాల్గొన్నారు.కార్యక్రమ ప్రారంభంలో రెండు నిమిషాల మౌనం పాటించి, చిత్రపటానికి పూలమాలలు వేసి సూపర్ స్టార్ కృష్ణకు ఘన నివాళులర్పించారు.రోజా మధిరకు 'డొక్కా సీతమ్మ' సినిమాలో అవకాశంఈ కార్యక్రమం సందర్భంగా సినిమా నిర్మాతలు సిరాజ్, ఎండి ఖాదర్ గోరిరోజా మధిరను తమ రాబోయే 'డొక్కా సీతమ్మ' సినిమాలో'రోజా మదిర' అనే ప్రత్యేక గీతం కోసం ఎంపిక చేస్తున్నట్టు ప్రకటించారు.అలాగే జర్నలిస్టు కేపీకి కూడా రాబోయే చిత్రాల్లో నటించే అవకాశం కల్పిస్తామని తెలిపారు.అభిమానుల్ని అలరించిన పాటల పరంపరఎస్ఎస్‌కేపీ బృందం పాడిన పాటలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి.భక్తతుకారం %–% ఘణా ఘన సుందరకిరాయి కోటిగాడు %–% నమస్తే సుస్వాగతంమహాబలుడు %–% విశాల గగనంలో చందమామచుక్కల తోటలో %–% ఎక్కడున్నావోసింహాసనం %–% వాహ్వా నీ యవ్వనంఅన్నదమ్ముల సవాల్ %–% నాకోసమే నీవున్నదిమాయదారి మల్లిగాడు %–% నవ్వుతూ బ్రతకాలి రామరెన్నో పాటలు విన్నవారిని మధుర గాన అలలో తేల్చాయి.గానకారులకు ముఖ్య అతిథులు శాలువాలు కప్పి సన్మానించి అభినందించారు.కృష్ణపై ప్రేమతో కళాకారులు సమర్పించిన ఈ సంగీత నివాళి ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది.

# కులోన్మాద హత్యపై బీఎస్పీ మండిపాటు



ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలిబాధిత కుటుంబానికి రూ.కోటి పరిహారం.. చంద్రశేఖర్‌కు గన్‌మెన్ భద్రతగ్రామంలో వివక్షత నిర్మూలనకు కలెక్టర్, సీపీ సందర్శన డిమాండ్షాద్‌నగర్.నవంబర్ 16(ప్రజా గొంతుక) షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూక్‌నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామంలో కుల వివక్షత కారణంగా జరిగిన దారుణ హత్య సంఘటన స్థలాన్ని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది దొడ్డి శ్రీనివాస్ ఆయన బృందంతో కలిసి ఆదివారం సందర్శించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఆయన, నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసుల నిర్లక్ష్యం వల్లే ఈ హత్య ఉద్ధండంగా జరిగిందని మండిపడ్డారు.మృతుడు రాజశేఖర్ తమ్ముడు చంద్రశేఖర్ వేరొక కులానికి చెందిన భవానితో ప్రేమించి పెళ్లి చేసుకోవడంతోనే ఈ దారుణం జరిగినట్టు గ్రామస్తులు తెలిపారు. హత్యకు వారం రోజుల ముందు మృతుడి తండ్రి ఎర్ర మల్లయ్య షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ చట్టం కింద ఫిర్యాదు చేసి రక్షణ కోరినా పోలీసులు నిర్లక్ష్యం వహించారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. దర్యాప్తు పేరుతో కుటుంబాన్ని చిత్రహింసలకు గురిచేసి నిందితులకు సహకరించినట్టు ఆరోపించారు.ఈ విషయమై మీడియాతో మాట్లాడిన దొడ్డి శ్రీనివాస్.. "పోలీసుల నిర్లక్ష్యం వల్లే హత్య జరిగింది. ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదు. కేసును కాంప్రమైజ్ చేయించేందుకు ప్రయత్నించారు. ఉన్నతాధికారులు తక్షణం స్పందించి సంబంధిత పోలీసులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.గ్రామంలో కుల వివక్షత, అంటరానితనం ఇంకా ఉన్నాయని, దళితులకు దేవాలయ ప్రవేశం కూడా అనుమతించడం లేదని గ్రామస్తులు బీఎస్పీ నాయకుల దృష్టికి తెచ్చారు. దీనిపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్, సైబరాబాద్ సీపీ సంఘటనా స్థలాన్ని సందర్శించి వివక్షత నిర్మూలనకు చర్యలు చేపట్టాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అలాగే బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూ.కోటి నష్టపరిహారం చెల్లించాలని కోరారు.మృతుడి తమ్ముడు చంద్రశేఖర్, అతని భార్య, కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని, రాజ్యాంగబద్ధ హక్కులు భంగం కాకుండా పోలీసు ఉన్నతాధికారులు అవసరమైతే గన్‌మెన్‌ల ద్వారా భద్రత కల్పించాలని ఆయన ఆదేశించారు.ఈ సందర్శన కార్యక్రమంలో షాద్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులు సొంటె శ్రీనివాస్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి తుప్పరి కుమార్, ఫరూక్‌నగర్ మండల అధ్యక్షులు శివగల ఆంజనేయులు, నాయకులు మర్రి శివకుమార్, బైండ్ల మల్లేష్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు మీసాల రమేష్, సంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## సంగెం గ్రామంలో శ్రీ భీమ లింగేశ్వర దేవస్థానంలో శివ కళ్యాణం

వలిగొండ నవంబర్ 16 ప్రజా గొంతు ప్రతినిధి వలిగొండ మండల పరిధిలోని సంగె%శీ% గ్రామంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శివ కళ్యాణం నేడు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శివలింగం దగ్గరికి రోడ్డు మరమ్మతులు చేపట్టారుకావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు సేకరించాలని ఆలయ కమిటీ ఆలయ అర్చకులు తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల విజేత నవీన్ యాదవ్‌కు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం




రాహుల్ గాంధీని కలిసి వచ్చిన ఎమ్మెల్యేకు శాలువాతో సత్కారంకాంగ్రెస్ శ్రేణుల జోష్.. నినాదాలతో ఆహ్వానం శంషాబాద్ (ప్రజా గొంతుక): జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా భారీ మెజారిటీతో విజయం సాధించిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఢిల్లీలో రాహుల్ గాంధీని కలిసి ఆశీర్వాదం పొంది శనివారం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. విజయం తర్వాత మొదటిసారి స్వస్థలానికి వచ్చిన నవీన్ యాదవ్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.ఎయిర్‌పోర్టు ప్రాంగణం ఆహ్లాద వాతావరణంలో మునిగిపోయింది. శంషాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు పి. సంజయ్ యాదవ్ నవీన్ యాదవ్‌ను శాలువాతో సత్కరించారు. పార్టీ శ్రేణులు 'నవీన్ యాదవ్ జిందాబాద్', 'కాంగ్రెస్ జిందాబాద్' నినాదాలతో జోష్ నింపారు.ఈ సందర్భంగా సంజయ్ యాదవ్ మాట్లాడుతూ 'నవీన్ యాదవ్ గెలుపు తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంచిన అచంచల విశ్వాసానికి నిదర్శనం. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే మా ధ్యేయం. భవిష్యత్తులోనూ ప్రజల ఆశలకు తగ్గట్టు పాలన కొనసాగుతుంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ నజురుద్దీన్, మహమ్మద్ అజార్, అభిషేక్ యాదవ్, మనోహర్ యాదవ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## మడుపల్లి గ్రామంలో

### విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం



ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మున్సిపాలిటీ పరిధిలో మడుపల్లి గ్రామంలో కేవీఆర్ జనరల్ మరియు ఎమర్జెన్సీ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైనదని నిర్వాహకులు ప్రముఖ వైద్యులు డా. కోట రాంబాబు తెలిపారు. జనరల్ సర్జరీ విభాగం నుండి "డా.కోట రాంబాబు", స్త్రీ ప్రసూతి శస్త్ర చికిత్స, ఇన్ఫెర్టిలిటీ నిపుణురాలు "డా.యు హర్షిత", జనరల్ మెడిసిన్ విభాగం నుండి "డా. పి ఉమా శంకర్" వైద్యసేవలు అందించగా గర్భిణీ స్త్రీలు వివిధ సమస్యలతో బాధపడుతున్న మహిళలు, బీపీ మరియు షుగర్ వ్యాధిగ్రస్తులు దాదాపు 20 మంది ఈ వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవ వినియోగించుకున్నారు అని తెలిపారు. అవసరమైన వారందరికీ ఉచితంగా పొట్ట స్కానింగ్ మరియు ఈసీజీ రక్త పరీక్షల్లో చేసి మందులు ఉచితంగా ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా కె.వి.ఆర్ జనరల్ అండ్ ఎమర్జెన్సీ హాస్పటల్ నందు 24 గంటలు అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు వైద్యులు అందుబాటులో ఉంటున్నారని వైద్య సేవలు వినియోగించుకోవాలని వారు కోరారు.ఈ వైద్య శిబిరంలో శీలం వీర వెంకటరెడ్డి వేల్పుల బుజ్జి ఐలూరు ఉమామహేశ్వర్ రెడ్డి కంభం శివకృష్ణ, విజయ్, రాజారావు, దేవా తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పటి కీ చీకటిలోనే జీవనం సాగిస్తున్న గిరిజనులు.





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని ఒక గ్రామం గత నాలుగు సంవత్సరాల నుండి విద్యుత్ సదుపాయం లేక చీకటిలోనే జీవనం సాగిస్తున్న గిరిజనులు.వివరాల్లోకి వెళితే చర్ల మండల కొయ్యూరు గ్రామపంచాయతీ పరిధిలో గల రామానుజాపురం కాలనీ నూతన గృహాలునిర్మించుకొని నాలుగు సంవత్సరాల నుండి చిన్నపిల్లలతో జీవనం సాగిస్తున్నారు.జిల్లా కలెక్టర్ భద్రాచలం ఐటీడీఏ పీఓ చర్ల మండల ఎంపీడీవోచర్ల మండల తాసిల్దార్ గ్రామపంచాయతీ సెక్రటరీలకు నాలుగు సంవత్సరాల నుండి దరఖాస్తులు చేసుకు వస్తున్నా కానీ నేటి వరకు ఇచ్చినదరఖాస్తులకు ఏ ఒక్క అధికారి కూడా గ్రామాన్ని సందర్శించి ఆ గ్రామ ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించిన దాఖలాలు లేవు. ఆ గ్రామంలో సాయంత్రం 6 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు ఎక్కడ ఏముందో తెలియని పరిస్థితి లో విషపూరితమైన జీవరాశుల మధ్య జీవనం సాగిస్తూ ప్రమాదకర స్థితిలో నివసిస్తున్నారు.ముఖ్యంగా ఆ గ్రామ ప్రజలకు,చిన్నపిల్లలకు ఎటువంటి ప్రాణ హాని జరగక ముందే సంబంధిత అధికారులు పర్యవేక్షించి తక్షణమే విద్యుత్ సదుపాయం ఏర్పాటు చేయాలి అని తెలంగాణరాష్ట్రముఖ్యమంత్రి,సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు ఇచ్చే విధంగాతక్షణమేగ్రామంలోఉన్నసమస్యలు అన్నింటిని ప్రజా గొంతుక పత్రిక ద్వారా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లవలసిందిగా గ్రామ ప్రజలు కోరుచున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## ఆపద సమయంలో ఆరోగ్య రక్ష ఎల్వోసీ బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు

కుత్బుల్లాపూర్ నవంబర్ 16 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 – సుభాష్ నగర్ డివిజన్ కు సూరారంకు చెందిన బోగిని రవి, సబేరా భానులు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి బాధితులు బోగిని రవి (1,50,000/- రూపాయలు), సబేరా భాను (75,000/- రూపాయలు) లకు రూపాయలను మంజూరు చేయించి ఆదివారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో డివిజన్ కు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు బాధితుడికి ఎల్వోసీ మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఆపద సమయంలో ఆరోగ్య రక్ష ఎల్వోసీ అని, అత్యవసర సమయంలో ఆసుపత్రి వైద్యానికి అర్హులైన ప్రతీ ఒక్కరూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, నాయకులు బలరామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శివాజీ, ఇస్మాయిల్, గుబ్బల లక్ష్మీనారాయణ, ప్రభాకర్, శివా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యం లో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకం ఐ.ప్రభాకర్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజాస్వామ్యం లో ఫోర్త్ ఎస్టేట్ గా ప్రసిద్ధి చెందిన పాత్రికేయరంగం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని ఇందులో జర్నలిస్టుల పాత్ర కీలకమని సీనియర్ జర్నలిస్ట్ చార్మినార్ న్యూస్ ఎడిటర్ ఐ ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.నవంబర్ 16 జాతీయ జర్నలిజం దినోత్సవం సందర్భంగా సమాజం లో దీని విశిష్టత ను ఈ పత్రికా ప్రతినిధి కి ఆయన తెలియజేసారు. ఆధునిక ప్రపంచంలో జర్నలిస్టులు శక్తివ%శీ%తమైన భూమిక పోషిస్తారనీ. వ్యవస్థలు సక్రమంగా కొనసాగటానికిపారదర్శకత,జవాబుదారితనం అవసరంనీ. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధి గా వుంటూ సమస్యల సాధన లో తమ వంతు కృషి చేస్తూ నిరంతరం పాత్రికేయరంగంలో అలుపెరుగని పోరాటం చేస్తున్నదనీ. జర్నలిస్టులను మిర్రర్ ఆఫ్ సోసైటీ గా అభివర్ణిస్తారనీ. కేవలం వార్తలు అందించటమే కాకుండా సమస్యల పరిష్కారం కై వివిధ సూచనలు చేయడం. సామాజిక,ఆర్థిక , రాజకీయ, విద్యావిషయక, సాంకేతిక , ఆరోగ్యసంబంధిత, ఇతర అనేక అంశాలను జనసామాన్యానికి అర్థమయ్యే భాష లో చైతన్యపరచడం. ప్రభుత్వం పనితీరు ను వాచ్ డాగ్ గా నిరంతరం జాగరూకత తో పరిశీలిస్తూ అర్హులైన వారికి పథకాలు అందటం లో అత్యంత ప్రముఖ పాత్ర పోషిస్తారు కనుక ఈ రంగాన్ని ఫోర్త్ ఎస్టేట్ గా వ్యవహరిస్తారనీ.బాధ్యతాయుత పాత్రికేయ రంగం, ఇందులో జర్నలిస్టుల క్రియాశీలత ను ప్రజలకు తెలియజేయటానికి ఈ దినోత్సవం ఉపయోగ పడుతుందని, రానున్న సమాజం లో " జర్నలిజం " ఉజ్వల భవిష్యత్ కలిగివుంటుందని వారు ఆకాంక్షించారు.


## బీసీ సంఘాల రన్ ఫర్ జస్టిస్ రిజర్వేషన్లు సత్వరం అమలు చేయాలని డిమాండ్



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల ఆదివారం బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42% రిజర్వేషన్లు అమలు చేయాలని, ఇందుకోసం రాజ్యాంగాన్ని సవరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావాలని వివిధ బీసీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు బాయ్స్ హై స్కూల్ ఆవరణలో రన్ ఫర్ జస్టిస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్రంలో అధికారాన్ని అనుభవిస్తున్న బిజెపి పార్టీ మెజార్టీ వర్గమైన బీసీల పట్ల తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని వారు పేర్కొన్నారు. తక్షణం 9వ షెడ్యూల్ లో బీసీ రిజర్వేషన్ బిల్లులని చేర్చాలని డిమాండు చేసారు. ఇతర రాష్ట్రాల్లో ముస్లింలకు అభ్యంతరం చెప్పని బిజెపి పార్టీ తెలంగాణలో సాకులు వెతకడం తగదని హెచ్చరించారు. రాజ్యాంగ పరమైన రిజర్వేషన్లనే తాము కోరుతున్నామని పార్టీ పరంగా రిజర్వేషన్లతో సరిపుచ్చుతామంటే తిప్పికొడతామని వారు తెలిపారు. బీసీ బిడ్డల సహనాన్ని పరీక్షించవద్దని, దేశవ్యాప్త సమరశీల పోరాటాలకు తాము సిద్ధమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కన్వీనర్ డాక్టర్ నీలకంఠేశ్వర గౌడ్, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, డాక్టర్ రఘునందన్, రాజేశం గౌడ్, సీనియర్ అడ్వకేట్ కర్రె లచన్న, వేముల మల్లేష్, రాజేష్, శ్రీనివాస్ గౌడ్, గుండు రాజేష్, మనోహర్, అశోక్, కొండలరావు, రాజబాబు, కలీం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రముఖ కంపెనీలు సీఎంర్ఫ్ కు నిధులు సమకూర్చండి: కెఎల్ఆర్



To Donate to CM Relief Fund by Online Transfer:

Account Number: 62354157651
Account Name: CM RELIEF FUND
Bank Name: State Bank of India
Branch: Secretariat, Hyderabad, Telangana
Branch Code: 020077
IFSC Code: SBIN0020077

Scan & Pay using any UPI App to:

UPI ID: tgcmrelieffund@sbi
Merchant Name: TELANGANA CMRF

పేదల ఆరోగ్యానికి రక్షణకవచంగా నిలవాలని పిలుపుతుక్కుగూడలో పలువురికి సీఎంర్ఫ్ చెక్కుల అందజేత (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 16:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ తుక్కుగూడలో కేఎల్ఆర్ మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తున్నారని మరోసారి స్పష్టం చేశారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.తుక్కుగూడ కార్యాలయంలో పలువురు రోగుల, బంధువులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంర్ఫ్) చెక్కులను కిచ్చెన్న అందజేశారు. ఈ సందర్భంగా కెఎల్ఆర్ మాట్లాడుతూ... ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు ఏ విధంగా ముందుండి సహాయం చేస్తారో... అదే విధంగా ఆరోగ్యరక్షణకు, పేదలకు వరంగా ఉన్న సీఎంర్ఫ్ కు ప్రముఖ కంపెనీలు నిధులు సమకూర్చాలని కోరారు.పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10లక్షల ఉచిత కార్పొరేట్ వైద్యం, సిఏంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి), ఎల్ వో సి (లెటర్ ఆఫ్ క్రెడిట్) ద్వారా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుందని కేఎల్ఆర్ అన్నారు.పేద, మధ్యతరగతి ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు సహా బంధువులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా 47వ మహాసభలు జయప్రదం చేయండి చేయండి




ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్ . ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుకు పుల్లారావు మధిర : స్థానిక ఎస్ఎఫ్ఐ 47 మహాసభలను విజయవంతం చేయడానికి పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్ మాట్లాడుతూ... విద్యారంగ సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా మహాసభలు మొదటిసారిగా పాలేరు డివిజన్ ఖమ్మం రూరల్ మండలంలో జరుగుతున్నాయి ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగానే విద్యార్థుల కాస్మోటిక్ మెస్ బిల్లులు చార్జీలు పెరిగాయని, విద్యారంగంపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ నిరంతరం విద్యార్థుల పక్షాన ఉంటున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘానికి1970 త్రివేంద్రంలో ఏర్పడినటువంటి ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం అలుపెరగని పోరాటం చేస్తూ నిరంతరం విద్యార్థుల పక్షాన ఉంది. పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని అనేకసార్లు నిరసనలు, ర్యాలీలు నిర్వహించడం జరిగింది. హాస్టల్లో గదుల్లో మగ్గుతున్న విద్యార్థుల పక్షాన ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతూ ప్రతి మౌలిక సదుపాయం వారికి అందేలా ఎస్ఎఫ్ఐ ఉద్యమాలు, నిరసనలు చేస్తూ ప్రభుత్వ దృష్టికి విద్యారంగ సమస్యలను తెలియజేస్తుంది. అర్థ శతాబ్దానికి పైగా ఉద్యమ చరిత్ర కలిగిన ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా 47వ మహాసభలను జయప్రదం చేయాలని ఈ మహాసభలకు ఉపాధ్యాయులు ఆర్థిక,హార్థిక సహాయ సహకారాలు అందించాలని కోరారు.పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ గోపీచంద్, మహేష్ పవన్ సైదులు రాము సాయి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు




## ఉత్తమ సేవలను అందించి ఆదరణ పొందాలి


యూ షైన్ బ్యూటీ అండ్ సెలబ్రేషన్స్ ప్రారంభంప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 16)సూర్యాపేట : జిల్లా కేంద్రంలోని డీ మార్ట్ సమీపంలోని రాజారాం కాలేజీ వద్ద సోనగంటి ఉషారాణి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన యూ షైన్ బ్యూటీ అండ్ సెలబ్రేషన్స్ ను శిపా బ్యూటీ పార్లర్ కాజల్ ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా యువత అందం, అలంకరణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.వారి అభిరుచికి తగ్గట్టుగా సేవలు అందించి ఆదరణ పొందాలని అన్నారు.అనంతరంయూ షైన్ బ్యూటీ అండ్ సెలబ్రేషన్స్ నిర్వాహకురాలు సోనగంటి ఉషారాణి మాట్లాడుతూ తమ బ్యూటీ పార్లర్ నందు యువత, మహిళల అభిరుచికి తగినట్టుగా మారుతున్న ట్రెండ్,ఫ్యాషన్ కు అనుగుణంగా అన్ని రకాల బ్యూటీ సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.పార్టీలకు, శుభకార్యాలకు ప్రత్యేక సేవలు అందిస్తామన్నారు.తాము అందించే మేకప్, మెహంది,థ్రెడింగ్, ఫేషియల్, హెయిర్ కట్, వాక్సింగ్, పెడిక్యూర్, మ్యానిక్యూర్, హెయిర్ అండ్ ఫేస్ స్పా వంటి బ్యూటీ సేవలను సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంత మహిళలు వినియోగించుకొని తమను ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సోమలక్ష్మీ,నాగమణి,మధుర, షమీన్,లత,స్రవంతి,రేణుక, అంజలీ,మౌనిక, శ్రీవాణి, మాధురి,శ్రీనివాసచారి,సోమయ్య చారి,సత్యనారాయణ చారి,ఉపేందర్,నర్సయ్య, సైదాచారి,మధు,రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్-జర్నలిస్టుల మధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ -



జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి నవంబర్ 16) ఆదివారం రోజు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు సిబ్బంది మరియు జర్నలిస్టుల మధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు జట్లూ ఉత్సాహంతో పాల్గొని క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాయి.మ్యాచ్ ప్రారంభానికి ముందుగా రెండు జట్లు గ్రౌండ్కు చేరుకున్నాయి. మొదట టాస్ గెలిచిన జర్నలిస్టుల జట్టు కెప్టెన్ నరేష్ గారు బ్యాటింగ్ ఎంచుకున్నారు. ప్రతిభావంతమైన షాట్లతో జర్నలిస్టుల జట్టు 15.5 ఓవర్లలో 101 పరుగులు 10 వికెట్లు కోల్పోయారు.తదుపరి ఇన్నింగ్స్లో 102 పరుగుల లక్ష్య ఛేదనలో భాగంగా పోలీస్ జట్టు క్రమబద్ధంగా రన్స్ సాధిస్తూ ముందుకు సాగింది. 2 వికెట్లు మాత్రమే కోల్పోయి, 11.4 ఓవర్లలో లక్ష్యాన్ని చెదించగలిగింది. చివరి పరుగును స్వయంగా జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ చేసి జట్టుకు విజయాన్ని అందించారు.మ్యాచ్లో అత్యధిక పరుగులు చేసిన నరేష్ ఆర్ఎస్ఐకి "మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్" బహుమతిని, రన్నరప్గా నిలిచిన జర్నలిస్టుల జట్టుకు, విన్నర్గా నిలిచిన పోలీస్ జట్టుకు జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ఐపీఎస్ మరియు మెదక్ ఎమ్మెల్యే బహుమతులను అందజేశారు .జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యానికి, మానసిక ప్రశాంతతకు, జట్టు భావన అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. పోలీస్-మీడియా సంబంధాలు మరింత బలోపేతం కావడానికి ఇలాంటి స్నేహపూర్వక కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. అదేవిధంగా భవిష్యత్తులో మెదక్ పోలీస్ కార్యాలయం ప్రాంగణంలో అత్యాధునిక ప్రమాణాలతో ఏర్పాటు చేస్తున్నా క్రికెట్ గ్రౌండ్ ను అతి త్వరలో ఒక అంతర్జాతీయ క్రికెట్ ప్లేయర్ తో ప్రారంభింప చేస్తామన్నారు. జిల్లా యువత కు ఉచిత క్రికెట్ కోచింగ్ క్యాంపు లు నిర్వహించే విధంగా కృషి చేస్తామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని స్నేహపూర్వహక మ్యాచ్ లు నిర్వహిస్తామని ఎస్పీ తెలిపారు.ఈ ఫ్రెండ్లీ మ్యాచ్ కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ ఎస్ మహేందర్ , మెదక్ డియస్పి ప్రసన్న కుమార్ , తూప్రాన్ డియస్పి నరేందర్ గౌడ్ , ఏఆర్ డియస్పి రంగా నాయక్ , సీఐ లు వెంకట రాజా గౌడ్ , రాజా శేఖర్ రెడ్డి , జర్జ్ , ఆర్ఐ లు శైలెందర్ , రామకృష్ణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరేష్ గౌడ్, జర్నలిస్ట్ మిత్రులు, పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మదేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి.



ప్రజాగొంతుక( పాపన్నపేట నవంబర్ 16) పాపన్నపేట్ మండలంలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు అట్కరి.గోపాల్ రావు కుమారుడు రాజాశేఖర్ వివాహం కీర్తనతో ఇటీవల జరుగగా, ఆదివారం మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మదేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి మండల నాయకులతో కలిసి ఆరేపల్లి గ్రామానికి చేరుకొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యూసఫ్ పేట్ గ్రామా పురోహితుడు రమేష్ కుమార్తె నిశ్చితార్థం మండల పరిధిలోని లక్ష్మీ నగర్ శ్రీ కన్వెన్షన్ లో జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్,సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు జగన్,తాజా మాజీ సర్పంచ్ లు శ్రీనాథ్ రావు, మల్లేశం,మాజీ ఏడుపాయల డైరెక్టర్ కాశమల. శ్రీనివాసరావు, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున గౌడ్,మాజీ కౌన్సిలర్లు మామిళ్ళ.ఆంజనేయులు ఆర్కే. శ్రీనివాస్ గడ్డమీద కృష్ణ గౌడ్, ఆరెపల్లి బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఉమామహేశ్వరరావు, నాయకులు అట్కరి బాలాజీ రావు, రామ చందర్రావు,లక్ష్మణరావు, మస్కరి. మల్లేశం, దావుల. రాజేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నవితరణ



ప్రజా గొంతుక న్యూస్ బోనకల్ ప్రతినిధి // అంతోటి రవి ప్రసాద్బోనకల్ మండల కేంద్రంలో జగ్గయ్యపేట రోడ్డులో గల వృద్ధాశ్రమంలో బోనకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2006 వ సంవత్సర 10వ తరగతి బ్యాచ్ కి చెందిన విద్యార్థులు జటాంగి స్వప్న, షేక్ ఖాదర్ బాబు ల జ్ఞాపకార%శీ% వారి సహచరుల ఆధ్వర్యంలో తమతో పాటు చదువుకున్న వారిని గుర్తు చేసుకుంటూ వృద్ధాశ్రమంలో గల వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిది. ఈ సందర్భంగా వృద్ధాశ్రమ నిర్వాహకులు డానియల్ భోజనం అందజేసిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి సహచరులు తూళ్ళూరి భారతి చేబ్రోలు నాగరాజు అంతోటి రవి ప్రసాద్ గోపీచంద్ మరియు చింతల శ్రీను వారి సహచరులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## డిసెంబర్ 26 ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

పానుగంటి పర్వతాలు,సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 16:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ సిపిఐ కార్యాలయంలో,మహేశ్వరం%-%కందుకూరు మండలాల కౌన్సిల్ సభ్యుల సమావేశం నియోజకవర్గ కార్యదర్శి బి.దత్తు నాయక్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ:1925 డిసెంబరు 26న ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ




స్థాపించబడిందని, పేదల కోసం,బడుగు%-%బలహీన వర్గాల కోసం,కార్మిక%-%కర్షకుల శ్రేయస్సు కోసం, సమసమాజ స్థాపన కోసం ఏర్పాటు చేసిన పార్టీ సిపిఐ అని గుర్తుచేశారు.అనేక త్యాగాలు,పోరాటాలు,భూ సంగ్రామాలతో నిండిన ఘన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకే చెందిందని పేర్కొన్నారు.ఆ దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 26వ తేదీన ఖమ్మం పట్టణంలో లక్షలాదిమంది పాల్గొనే భారీ బహిరంగ సభ జరుగనుందని, కార్మికులు,కర్షకులు,రైతులు,పార్టీ శ్రేయోభిలాషులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి. దత్తు నాయక్ మాట్లాడుతూ, భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ముగింపు సభకు పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గంలోని సరూర్నగర్, బాలాపూర్, కందుకూరు, మహేశ్వరం మండలాల్లో జీపు జాతాలు నిర్వహించి పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు నడుం బిగించాలన్నారు. గడపగడపకు ప్రచారం ద్వారా పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పల్నాటి యాదయ్య,మహేశ్వరం మండల కార్యదర్శి పి.దేవేందర్ గౌడ్,కందుకూరు మండల కార్యదర్శి కొమ్మగళ్ల రాజు,వైట్ క్లిప్ జనరల్ సెక్రెటరీ ఎన్. యాదగిరి,సాయి,రామచంద్రయ్య,రాములు, రమేష్,జోసెఫ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.బి. దత్తు నాయక్ సిపిఐ మహేశ్వరం నియోజకవర్గ కన్వీనర్




## డబ్ల్యూ.జె.ఐజిల్లాకార్యవర్గసభ్యులుగా కొంగల కుమార్ యాదవ్ ఎంపిక

ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు కరీంనగర్ జిల్లా డబ్ల్యూ జె ఐ జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి జిల్లా నూతన కమిటీ రాష్ట్ర నాయకులు తాడూరీ కర్ణాకర్ అధ్యక్షత కమిటీ నియామకం జరిగింది, ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ ముఖ్య అధ్యక్షులుగా హాజరయ్యారు.జమ్మికుంటకు చెందిన కొంగల కుమార్ డబ్ల్యూ.జె.ఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు. జర్నలిస్ట్ సమస్యలపై నిరంతరంగా పోరాడుతూ చైతన్యం పెంచుతూ ముందుకు సాగుతున్న కుమార్‌కు ఈ బాధ్యత రావడం నాయకత్వానికి ప్రతిఫలంగా నిలిచింది.ప్రభుత్వానికి , ప్రజల వారధిగా ఉంటూ ప్రజా సమస్యలు నిరంతరం నిజాన్ని నిర్భయంగా రాస్తూ వారి పరిష్కారం చురుగ్గా నిలిచిన కుమార్‌కి జిల్లా స్థాయి గుర్తింపు,ఆయన నియామకానికి కృషి చేసిన జమ్మికుంట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) సీనియర్ జర్నలిస్ట్ నర్సిని కేదారి, గౌరవ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ప్రమోద్, అనిల్ దేశాయ్, సత్య నారాయణ జిల్లాలలో అన్ని మండలాల జర్నలిస్టు లు పాల్గొన్నారు.



## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

– గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు జిల్లా కేంద్ర గ్రంథాలయం, గద్వాల తేదీ 16-11-2025 ఆదివారం నాడు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు రిబ్బన్ కట్ చేసి పుస్తక ప్రదర్శన ను ప్రారంభించడం జరిగిందిజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు మాట్లాడుతూ.. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా గ్రంథాలయంలో ఉన్న అన్ని విభాగాల పుస్తకలను కాంపిటేటివ్ ఎగ్జామినేషన్ ప్రిపేర్ అయ్యే గ్రంథాలయ పాఠకులందరికీ అన్ని పుస్తకములను అందుబాటులో ఉండే విధంగా ఉంచామని చెప్పా రు పాఠకులునిత్యంగ్రంథాలయంలో పోటీ పరీక్షలు ప్రిపేర్ అవుతూ ఉన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో పుస్తక పఠనం అనేది చాలా అవసరం అని గ్రంథాలయపాఠకులకుసూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారుబలరాం , శ్రీనివాసరెడ్డి, లక్ష్మీకాం తరెడ్డి , యువరాజు మరియు గ్రంథాలయ పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంతోమంది నిరుపేదలకు పునర్జన్మ అందించిన 108 టెక్నీషియన్ బక్కతట్ల ఐలయ్య యాదవ్





ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు వీణవంక మండలం 108 వాహనంలో పురిటి నొప్పులతో ఉన్న మహిళనుడెలివరీ చేసిన 108 టెక్నీషియన్స్ టెక్నీషియన్స్మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలం సీతారాంపల్లికి చెందిన చిర్రకుంట మౌనిక 22 సం మొదటి కాన్పు పురిటినొప్పులు మరియు ప్లేట్లెట్ కౌంట్39వేలు ( త్రంబో సైటోపినియా) 108 వాహనంలో తరలిస్తుండగా మార్గమధ్యలో వ్యక్తింకిపురిటి నొప్పులు తీవ్రం అయి ప్రసవంనకు దారి తీసింది. ఇట్టి ప్రసవంలో ముందుగా బేబీ (ఆడ పాప)యొక్క బటక్స్ అసాధారణ ప్రసవంగా బయటకు వచ్చాయి ఆ తర్వాత హ్యాండ్స్ బయటికి వచ్చి బేబీ తల ఇరుక్కుపోయి హ్యాంగ్ అయింది అట్టి సందర్భంలో ఈ ఎం టీ చాకచక్యంగా వ్యవహరించే రెండు చేతులను ఉపయోగించి టెక్నిక్స్ వాడి బేబీని పూర్తిగా బయటికి తీయగా బేబీ లో ఏడుపు కదలికలు లేనందున వెంటనే ఎన్ ఎన్ ఆర్(సి పి ఆర్)నిర్వహించి బేబీ తిరిగి ప్రాణం పోసుకునేలాగా చేసినారు.తల్లి మరియు బిడ్డని ని సురక్షితంగా హన్మకొండ జిల్లా జిఎంహెచ్ హాస్పిటల్లో అడ్మిట్ చేసినారు. ఇది అంతా గమనించిన బాధితురాలు యొక్క భర్త వంశీ మరియు వారి యొక్క కుటుంబ సభ్యులు 108 సిబ్బంది ఈఎంటి బక్కతట్ల ఐలయ్యకు , పైలట్ సులుగురి శ్రీధర్ మరియు 108 సంస్థకి ఆనంద భాష్పాలతో కృతజ్ఞతలు తెలియజేసినారు..మరియు సిబ్బంది సమాస్ఫూర్తితో చాకచక్యంగా వ్యవహరించి తల్లిని మరియు బిడ్డను కాపాడిన విధానానికి జిల్లా మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్ మరియు ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ ప్రత్యేకంగా అభినందించారు.అలాగే ఏలాంటి అత్యవసర పరిస్థితుల్లో ఐన కుండా పూర్తిస్థాయి సేవలు అందించడానికి కరీంనగర్ జిల్లా తరుపున 24/7 అందుబాటులో సిద్ధంగా ఉన్నాము అని తెలియజేసినారు.

## పోరాటాల చరిత్ర కలిగిన ఎర్రజెండా సిపిఐ నీ ఆదరించాలని

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్/16 సిపిఐ కార్యదర్శి అనంతనేని సురేష్.అశ్వాపురం మండలం, శనివారం రోజు సాయంత్రం అమీర్ధ గ్రామంలో సిపిఐ నాయకులు కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ అశ్వాపురం మండలం కార్యదర్శి అనంతనేని సురేష్ మాట్లాడుతూ.. కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజల కోసం తన నమ్ముకున్న సిద్ధాంతం కోసం కార్మికులు కర్షకులు అరగారిన వర్గాల కోసం నిత్యం సీపీఐ పార్టీ పోరాటాలు కొనసాగిస్తూ అనేక చారిత్రాత్మక పోరాటాలు కొనసాగించిందని ,దున్నే వానికి భూమి నినాదం తో, దొరల గడీలను బద్దలు కొట్టి వేలాది ఎకరాలను పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ దని, తెలంగాణ సాయుధ పోరాటం నిర్వహించి లక్షలాది ఎకరాలను పేద ప్రజలకు మధ్యన చరిత్ర ఎర్రజెండాదని, కార్మికుల



పట్ల, కర్షకుల పట్ల, అణగారిన వర్గాల కోసం నిత్యం పనిచేస్తున్న కమ్యూనిస్టు పార్టీని ఆదరించాలని, అధికారం లేకున్నా 100 సంవత్సరాల చరిత్రలో సీపీఐ ప్రజల మనసుల్లో బ్రతికే ఉందన్నారు. సిపిఐ శత జయంతి ముగింపు వేడుకలు డిసెంబర్ 26న ఖమ్మంలో జరుగుతున్నాయని, ఈ వేడుకల కు ఖమ్మం నగరం ముస్తాబు కానందుని , ఈ వేడుకల్లో 40 దేశాల నుంచి ప్రతినిధులు సుమారు 5 లక్షల మందితో భారీ ఎత్తున బహిరంగ సభ నిర్వహించిన ఉన్నామని ఈ కార్యక్రమానికి జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని దీనికోసం మణుగూరు నుండి పెద్ద ఎత్తున ఖమ్మం తరలిరావాలని దీనికోసం అన్ని వర్గాల ప్రజలు సన్నద్ధం కావాలని వారు పిలుపునిస్తూ, గ్రామ గ్రామన కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండలం సహాయ కార్యదర్శులు ఎడెల్లి కమలాకర్,తెల్లం వెంకటరమణ, బేతం ప్రభాకర్, ఇరుగు శ్రీకాంత్, కంగాల లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల ఐక్యతకు ప్రాధాన్యం

కరీంనగర్ ప్రజాగొంతుకన్యూస్ ప్రజాతెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల ఐక్యతకు ప్రాధాన్యం ఇస్తామని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కరీంనగర్ సప్తగిరి కాలనీ ఎస్సారార్ ఫంక్షన్ హాల్ లో డబ్ల్యూజేఐ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జర్నలిస్టుల సమస్యల సాధనే లక్ష్యంగా డబ్ల్యూజేఐ పని చేస్తుందన్నారు. జాతీయ స్థాయిలో 17 రాష్ట్రాలలో కార్యకలపాలు కొనసాగిస్తున్న డబ్ల్యూజేఐ తెలంగాణలో బలమైన శక్తిగా రూపుదిద్దుకుంటోందన్నారు. క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం సంఘం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నదని రావికంటి శ్రీనివాస్ వెల్లడించారు. కొన్ని యాజమాన్యాలు జర్నలిస్టులకు వేతనాలు ఇవ్వడం లేదన్న విషయంపై లేబర్ కమిషన్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఓ వైపున యూనియన్ నిర్మాణం కోసం కృషి చేస్తూనే మరో వైపున జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఉద్యమాలు చేస్తున్న ఘనత డబ్ల్యూజేఐకే దక్కిందని రావికంటి శ్రీనివాస్ వివరించారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరు కరుణాకర్, అనిల్ దేశాయ్, కార్యదర్శి శివనాధుని ప్రమోద్ కుమార్, కార్యవర్గ సభ్యుడు టి.సత్యనారాయణ పాల్గొన్నారు. బి ఎం ఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ కరీంనగర్ జిల్లా శాఖ నూతన కార్యవర్గం ఆదివారం ఏర్పాటయింది. స్థానిక సప్తగిరి కాలనీలోని ఎస్ ఆర్ ఆర్ బాంకెట్ హాలులోజరిగిన సమావేశంలో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దారం జగన్నాథరెడ్డి(భారత శక్తి), ఉపాధ్యక్షులుగా మొగురం రమేష్, (తెలంగాణ తేజ ఎడిటర్) నర్సరీ కేదారి,(ప్రజాస్థానం దినపత్రిక) ప్రధాన కార్యదర్శిగా గుడాల శ్రీనివాస్ (దిశ), మహిళ కార్యదర్శులుగా వేముల సుమ (బతుకమ్మ టీవీ) లావణ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా రవీందర్ ( ప్రజాసాక్షి), జి రమేష్ (బీఆర్ కె న్యూస్), సంయుక్త కార్యదర్శులుగా కీసర సదానంద్ (మన తెలంగాణ), డి ఎస్ ప్రసాద్ (ఎడిటర్ తెలంగాణ న్యూస్) బూర్ల వెంకటేష్ (ప్రజాసాక్షి) కోశాధికారిగా చిటుమల్ల మహేందర్ కార్యవర్గ సభ్యులుగా కృష్ణ హరి (తెలుగు ప్రభ) అనుగు శ్రీనివాసరెడ్డి, జి రామకృష్ణ (విజయక్రాంతి), కంది శ్రీనివాసరెడ్డి (వార్త), పి సంతోష్ గౌడ్ (ఆంధ్రప్రభ), జాలి నరేష్, కస్తూరి ప్రభాకర్ (డెస్క్), ఆకుల సంజీవరావు, గంగం రాజు (వుదయం), కే రవీంద్ర చారి (జనత), ఎండి రహీముద్దీన్ (స్కై లైన్), సిహెచ్ వెంకటేష్ (నవ జ్యోతి), కే కుమార్ (జనం న్యూస్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.








RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం17నవంబర్2025

## ఎమ్మెల్సీ కోదండరాం కి ఆత్మీయ సన్మానం చేసిన తెలంగాణ ఉద్యమ కారుడు గజెల్లి వెంకటయ్య.



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల ఆదివారం జిల్లా కేంద్రంలో తెలంగాణ జన సమితి జిల్లా ప్లీనరీకి హాజరైన తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఎమ్మెల్సీ కోదండరాం ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఆత్మీయ సన్మానం చేసిన. తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక, సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం అధ్యక్షుడు, గజేల్లీ వెంకటయ్య

## అంబేద్కర్ ఆలోచనలు ప్రతి ఒక్కరు అనుసరించాలి



జగిత్యాల జిల్లా నవంబర్ 16 ప్రజా గొంతుక న్యూస్జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ స్మరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రజా సంఘాల జెఏసి రాష్ట్ర అధ్యక్షులు,టిఎస్జేయు జిల్లా అధ్యక్షులు పేట భాస్కర్ పాల్గొనిడా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలతో ఘన నివాళ్లు అర్పించి మహానుభావుని సేవలను స్మరించారు. ఈ సందర్భంగా డిక్కీ కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ మాట్లాడుతూడాక్టర్ బి ఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలి అని ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ అన్నారుప్రజా సంఘాల జెఏసి రాష్ట్ర అధ్యక్షులు,టిఎస్జేయు జిల్లా అధ్యక్షులు పేట భాస్కర్ మాట్లాడుతూఅంబేద్కర్ రాజ్యాంగం రాయకుంటే పీడిత వర్గాలు అన్ని అడవుల్లో పశువుల కాపరులుగా మిగిలిపోయేవారని అన్నారు. ఈ కార్యక్రమానికి మేము ఆహ్వానించాగానే ప్రతి ఒక్కరూ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతంగా ముందుకు తీసుకు వెళ్ళుటకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. భారత రాజ్యాంగంలో అంబేద్కర్ కల్పించిన హక్కులను సాధించుకొనుటకు ప్రతి ఒక్కరు అవగాహనా కలిగి ఉండాలన్నారు. అవగాహణతో పోరాడి హక్కులను సాధించుకోవాలన్నారు. ప్రతి ఆదివారం రాజ్యాంగ నిర్మాత మహా మేధావి కార్యక్రామ్మన్ని నిర్వాహకులు డిక్కీ కోఆర్డినేటర్ నల్ల శ్యాంకి అభినందనలు తెలిపారు. ప్రస్తుతం యువత చెడు మార్గంలో ప్రయాణిస్తూ విలువలు, ఆశయలు లేకుండా జీవితం కొనసాగించడం ఆందోళన కలిగించే అంశామన్నారు. ప్రతి ఆదివారం కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా నిర్వీరమంగా కొనసాగుతున్న అంబేద్కర్ స్మరణం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహనీయులను కీర్తించాలని కోరారు. ప్రతి ఒక్కరు గొప్ప ఆశయంతో ముందుకు నడవాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో తక్కల్ల దేవయ్య, గోడిశెల అశోక్ రాజ్, నకుమల్ల లక్ష్మీనారాయణ, కంటే అంజయ్య, రుద్ర మనోహర్, దాసరి లక్ష్మణ్, బొల్లం ప్రభాకర్, దుమల్ల గంగాధర్, సుంకరిపెల్లి అశోక్, జక్కుల నర్సయ్య, ఎలిశెట్టి గంగారెడ్డి, శనిగరపు రాజయ్య, బోనగిరి మల్లారెడ్డి, బొమ్మేన శ్రీహరి, రంగు శ్రీనివాస్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు



## ఆర్యవైశ్య,కమ్మ సంఘాల వనభోజన
### మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి,ప్రతినిధి, నవంబర్ 16 (ప్రజాగొంతుక) : ఆధ్యాత్మికత, ఐక్యతకు స్నేహ భావాలకు కార్తీక మాస వనభోజన మహోత్సవాలు ప్రతీకలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలో ఆర్యవైశ్య సంఘం వారి వనభోజన మహోత్సవంలో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ముఖ్య అతిధిలుగా పాల్గొన్నారు. కార్తీక మాస వనభోజన మహోత్సవాల ద్వారా ఆధ్యాత్మిక భావాలు సభ్యుల మధ్య సోదర భావాలు పెంపొందుతాయన్నారు. ఆర్యవైశ్య సంఘం కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని, అన్ని విధాలుగా అందరికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.బీరంగూడలో వనభోజన మహోత్సవం..బీరంగూడలో కాకతీయ కమ్మ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస వనభోజన మహోత్సవంలో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబు రావులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం, కమ్మ సంఘం సభ్యులు, ప్రతినిధులు, సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్నూరు కాపుల ఐక్యతకు కార్తీక వనభోజనాలు వేదిక



శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 16 (ప్రజాగొంతుక) : మున్నూరు కాపుల ఐక్యతకు కార్తీక వనభోజనాలు వేదిక అని శేరిలింగంపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. ఆదివారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో నిర్వహించిన కాపు, మున్నూరు కాపు వనభోజనాలు మహోత్సవానికి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, సుప్రజ గ్రూప్ సంస్థల అధినేత తుది ప్రవీణ్ లు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ పోటీలలో పాల్గొని విజయం సాధించిన చిన్నారులకు మెమెంటోలు అందజేశారు.



## రిజర్వేషన్ ల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

జూబ్లీహిల్స్ ఎన్నికల తరహాలో స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డిప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 16)సూర్యాపేట: బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ లను కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని జూబ్లీహిల్స్ ఎన్నికల తరహాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ శ్రేణులు సత్తా చాటాలని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో ఆదివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీలకు ఇచ్చిన హామీ మేరకు రాహుల్ గాంధీ సూచన మేరకు అసెంబ్లీలో తీర్మానం చేస్తే బిజెపి ప్రభుత్వం రిజర్వేషన్ల కు పరిమితిని రాష్ట్రాలకు ఇవ్వకుండా కేంద్రం అడ్డుకుంటుందని విమర్శించారు. తమిళనాడు తరహాలో రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తుంటే పదేపదే కిషన్ రెడ్డి, బండి సంజయ్ వంటి బిజెపి నాయకులు అడ్డుకుంటున్నారని బీసీల వ్యతిరేకి బిజెపి అని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో జూబ్లీహిల్స్ ఎన్నికల్లో నవీన్ యాదవ్ ను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గెలిచిన అభ్యర్థి నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు చెప్పారు. బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అవాకులు చావాకులు మాట్లాడటం సమంజసం కాదన్నారు. కొందరు నాయకులు జూబ్లీహిల్స్ ఎన్నికలు రెఫరెండంగా పరిగణిస్తామని ఇప్పుడు ఆ ఊసే మాట్లాడకపోవడం విడ్డూరమన్నారు. ప్రజాతీర్పును ప్రజాస్వామ్యంలో గౌరవించాలని పదేళ్ల బిఆర్ ఎస్ పాలనలో అప్పులపాలు చేశారని ఆక్షేపించారు. బి ఆర్ ఎస్ హయంలో జగదీశ్ రెడ్డి, నిరంజన్ రెడ్డి లు మంత్రులుగా పనిచేసి కోట్ల రూపాయలు సంపాదించారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నాయకత్వంలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ముందుకెళ్తున్నామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్తా, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్, మాజీ కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, జ్యోతి కరుణాకర్, వల్దాస్ దేవేందర్, తండు శ్రీనివాస్, భైరబోయిన శ్రీనివాస్, నాయకులు ఫారుక్, నేరెళ్ల మధు గౌడ్, బంటు చొక్కయ్య, యాట వెంకన్న, యాట ఉపేందర్, కుంచం అంజయ్య తదితరులు పాల్గొన్నారు



## పదవ తరగతి మండల స్థాయిటాపర్ కురువ అనిత పూజితలకు ఘనంగా సన్మానం.

పాలమూరుయూనివర్సిటీబి.ఆర్.ఎస్.వి,అధ్యక్షులుతనగలగడ్డంభరత్ బాబు.ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోనిపిల్లలమర్రిలోకుర్వసంఘంఆధ్వర్యంలో జరిగిన కార్తీక వనభోజనాలసందర్భంగారిటైర్డ్,ఉద్యోగిదన్నాడ రాములుఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో వడ్డేపల్లిమండలంతనగలజిల్లాపరిషత్,పాఠశాలలోపదవతరగతిచదివి600మార్కులకుగాను 527మార్కులనుసాధించి మండలం మొదటి టాపర్,లుగానిలిచినకురువ కృష్ణ కుమార్తె కుర్వ అనిత,ఈశ్వరయ్య,కుమార్తె పూజితనుభారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం పాలమూరు యూనివర్సిటీఅధ్యక్షులుగడ్డం.భరతబాబు,రిటైర్డ్ ఎంప్లాయ్ దన్నాడ రాములు వారి చేతుల మీదుగాశాలువాతోఘనంగాసత్కరించిరూ4000/- వేలరూపాయలనగదుబహుమతినీఅందజేశారు.ఈకార్యక్రమంలోవిద్యార్థి విభాగం నాయకులు తదితరులుపాల్గొన్నారు



## మాదినేని వారి పుష్పాలంకరణ మరియు పంచ కట్టు వేడుకల్లో పాల్గొన్న పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వాపురం మండలం ప్రజా గొంతుకు న్యూస్ నవంబర్/16 అశ్వాపురం మండలం దోసపాటి ఫంక్షన్ హాల్ నందు మాదినేని సతీష్ కుమార్, దేవి కిషోర్ తనయురాలు గాయత్రి మరియు ఖుషిదీప్ పంచ కట్టు వేడుకల్లో పాల్గొని చిన్నారులకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన.పినపాక శాసనసభ్యులు.పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య , కేశవ రెడ్డి , ఓరుగంటి రమేష్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి , మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## బహుజనుల ధైర్యం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.

జగిత్యాల జిల్లా నవంబర్ 16 ప్రజా గొంతుక న్యూస్జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రం లో ప్రతి ఆదివారం ఆవుల సత్యం ఆధ్వర్యంలో అంబేద్కర్ స్మరణం కార్యక్రమం నిర్వహిస్తున్నారూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన బొల్లె రాజన్న ప్రెస్ క్లబ్ అధ్యక్షులు న్యాయవాది అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా భారత రాజ్యాంగ పీఠికను సబ్యులు అందరి చేత చదివి వినిపించారు.వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన సమానత్వం, స్ఫూర్తి,ధైర్యాన్ని స్మరించుకునేది సర్వసాధారణ అంశం కాదు. అంబేద్కర్ పేరు స్మరించుకుంటేనే ఒక ధైర్యం ఉద్భవిస్తుంది. భారతదేశంలోని బహుజనులు అందరికీ ఆయన ధైర్యం. ఆయన బహుజనులు అందరికీ ఆశాజ్యోతి అయ్యారు.సమాజంలో ఎన్నో అవమానాలకు గురైన తట్టుకొని నిలబడడం ద్వారా మాకు ప్రేరణగా నిలిచారు. సమానత్వ స్వప్నాన్ని కలిగి చివరి శ్వాస వరకు అన్యాయాలపై, అసమానతలపై అలుపెరుగని పోరాటం చేశారని గొల్లపెల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, న్యాయవాది బొల్లె రాజన్న ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ వాదులు ఆవుల సత్యం కి అభినందనలు తెలిపారు.హాజరైన బహుజనులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమలో కచ్చు కొమురయ్య,చౌటపల్లి తిరుపతి,శాలివాహన కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు సిరికొండ తిరుపతి,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు చెవులమద్ది సంతోష్, రజక సంఘం అధ్యక్షులు కలకోట సత్యం, తాండ్ర కిరణ్,కోమల్ల జలంధర్, ముదిరాజ్ మండలం అధ్యక్షులు, అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షులు గంగాధర మధుసూదన్,దావుల రాకేష్,సంగెం కళ్యాణ్, సరసాని అనిల్ రెడ్డి,విజయ్ ఎరవేణి కన్ను,సిరికొండ వెంకటేష్, గడ్డం గంగాధర్,రాజలింగు, జంగిలి ఎల్లయ్య,కొండ్రా చంద్రయ్య,నర్సయ్య,అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.






## ప్రశ్నించే గొంతుకు- చిక్కిరి శ్రీకాంత్

జాతీయ పత్రిక దినోత్సవ శుభాకాంక్షలు ఎంఎస్పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు మాదిగ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 16:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీలో.. ఎమ్మెస్ పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావు గళ్ళ బాబు మాదిగ, మాట్లాడుతూ.. ప్రశ్నించే గొంతుక సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్.. పార్టీలకు అతీతంగా ప్రజలలో ఒక్కడిగా ప్రజల సమస్యల పట్ల మంచి అవగాహనతో నిజం బయట పెట్టడమే శ్రీకాంత్ లక్ష్యం అని అలాగే ఒక సాధారణ వ్యక్తిగా మొదలుకొని పూర్తిగా ఒక టీం గా ఏర్పడి జిల్లా స్థాయిలో జరుగుతున్న సమస్యల పట్ల ఇలాంటి సమస్యలున్న టీం వర్క్ తో కలిసిమెలిసి అందరినీ కలుపుకొని ప్రతి పార్టీలో మంచి గుర్తింపు పొందిన వ్యక్తిగా చిక్కిరి శ్రీకాంత్ కి ప్రత్యేకమైన భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ.. ప్రజాస్వామ్యం బలంగా పారదర్శకంగా, సక్రమంగా పనిచేస్తుందా లేదా అన్నది తెలుసుకోవాలంటే పత్రిక రంగాన్ని పరిశీలిస్తే సరిపోతుంది పత్రికా స్వేచ్ఛకు అడ్డంకులు లేనప్పుడు మీడియా స్వసంత్రంగా పనిచేసినప్పుడు ప్రజాస్వామ్య పాలన, చట్టబద్ధ వ్యవస్థలు సరైన దిశగా నడుస్తాయని నమ్మకం బలపడుతుంది పత్రిక స్వేచ్ఛను కాపాడటం ప్రతి పత్రిక రంగపు బాధ్యత మాత్రమే కాదు అది ప్రభుత్వాల వ్యవస్థల పౌరుల సమస్య బాధ్యత ఈ అవగాహన తోనే భారతదేశం 1966 నవంబర్ 16 న ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ను ఏర్పాటు చేసింది ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్వతంత్ర పత్రిక వ్యవస్థకు కంచుకోట అని 1956లో తొలి ప్రెస్ కమిషన్ చేసిన సిఫారస్ మేరకు 19 66 నవంబర్ 16న ప్రెస్ కౌన్సిల్ స్థాపితమైంది అప్పటినుంచి జాతీయ పత్రిక దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఎంఎస్పి అధ్యక్షులు రావుగళ్ల బాబు మాదిగ తెలియజేశారు



## ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన భోజనాలు

ప్రజాగొంతుక (పాపన్నపేట నవంబర్ 16) పాపన్నపేట మండలని నాగ్సన్ పల్లి వేణు గోపాల స్వామీ దేవాలయం ప్రాంతంలో ఆదివారం రోజు పాపన్నపేట మండల ఆర్యవైశ్య సంఘం,మహిళా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకుని ప్రమాణ స్వీకారం చేశారు.అధ్యక్షులుగా కొత్త వెంకటేశం గుప్తా, ప్రధాన కార్యదర్శిగా బెజగం విఠలేశ్వర్ గుప్తా, కోశాధికారిగా గడ్డం రాజు గుప్తా, మహిళ మండల సంఘం అధ్యక్షురాలు కొత్త సరస్వతి,ప్రధాన కార్యదర్శిగా సిద్ధంశెట్టి స్వప్న,కోశాధికారిగా కొత్త శివ జ్యోతిలు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో మండలంలోని ఆర్యవైశ్య సంఘ సభ్యులందరూ పెద్ద ఎత్తున పాల్గొని కార్తీక వనభోజనాలు స్వీకరించి కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.



## సనాతన ధర్మం,భక్తి భావాన్ని పెంపొందించాలి

శ్రీ పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థానం అనుబంధ దేవాలయాల ధర్మాధికారి ఏం.ఎల్.ఆర్ గుప్తా ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 16)సూర్యాపేట:శ్రీ సంతోషిమాత దేవాలయం నూతన కమిటీ సనాతన ధర్మం, ప్రజల్లోభక్తి భావాన్ని పెందొందించాలని శ్రీ పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థానం అనుబంధ దేవాలయాల ధర్మాధికారి ఏం.ఎల్.ఆర్ గుప్తా తెలిపారు.ఆదివారం శ్రీ పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థానం అనుబంధము గా ఉన్న సూర్యాపేట శ్రీ సంతోషిమాత దేవాలయం నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం శ్రీ సంతోషిమాత దేవాలయ ఆధ్యాత్మిక గ్రంథాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన నూతన కమిటీ చే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన దేవాలయ కమిటీ ఐకమత్యంగా దేవాలయ అభివృద్ధి కి సహకరించాలన్నారు. ఏలాంటి అవినీతి,పక్షపాతం లేకుండా కమిటీ సేవలు అందించాలన్నారు. దేవాలయ గౌరవ సలహా దారులుగా సీనియర్ న్యాయవాది జే.శశిధర్ గౌరవ అధ్యక్షులు గా నూక వెంకటేశం గుప్త అధ్యక్షులుగా బ్రహ్మాండ్ల పల్లి మురళీధర్ ప్రధాన కార్యదర్శి గా పబ్బా ప్రకాశరావు కోశాధికారి గా కొత్త మల్లికార్జున్ ఉపాధ్యక్షులు గా పాలవరపు రామమూర్తి, తాళ్లపల్లి రామయ్య కన్వీనర్ గా నరేంద్రుని విద్యాసాగర్ రావు కో కన్వీనర్ గా బోనగిరి విజయ్ కుమార్ సహాయ కార్యదర్శులుగా యమా వెంకటేశ్వర్లు, గోపారపు రాజు, బ్రాహ్మణుల పల్లి బాలచంద్రుడు సంయుక్త కార్యదర్శులుగా ఉప్పల రమేష్, బ్రాహ్మండ్ల పల్లి దేవిదత్తు, దేవరశెట్టి సోమయ్య మహంకాళి ఉపేందర్ సభ్యులుగా బెలిదే శ్రీనివాస్, బ్రాహ్మణులపల్లి మనోహర్, పుష్పగిరి సేవాదళం సభ్యులుగా రత్నమాల, బి.సంతోష్, బజ్జూరి శ్రీనివాస్, చింత వెంకన్న, ముదిరెడ్డి లింగారెడ్డి , చేపూరి సంతోష్ రామ్ కుమార్, దేవరశెట్టి శ్రీకాంత్ లు ప్రమాణ స్వీకారం చేశారు.

## వెంకటాపురం లో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు మెగా వైద్య శిబిరం





వెంకటాపురం నవంబర్ (16) ప్రజా గొంతుకు న్యూస్ ప్రతినిధి సతీష్ : ములుగు జిల్లా, వెంకటాపురం మండల కేంద్రం,లో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు మెగా వైద్య శిబిరం ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు డాక్టర్లు, విచ్చేసిన ప్రజలకు బిపి,షుగర్,ఈసీజీ ,వంటి పరీక్షలు చేసి వారి సంబంధించిన మందుల్ని ఉచితముగా అందజేశారు. ఈ ఉచిత శిబిరం ఏర్పాటు వలన పేద మరియు మధ్యతరగతి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ శిబిరంలో వరంగల్ నుండి మరియు హనుమకొండ నుండి వచ్చిన అనుభవజ్ఞులైన డాక్టర్లు,కంటికి సంబంధించిన డాక్టర్లు, గ్యాస్ట్రో సమస్యలకు సంబంధించిన డాక్టర్లు, లివర్,కిడ్నీ,నరాల బలహీనతలు గుండెకు సంబంధించిన డాక్టర్లు, సంబంధించిన డాక్టర్లు విచ్చేసి పేద ప్రజలకు ఉచితముగా వైద్య పరీక్షలు చేసి ఉచిత మందులు పంపిణీ చేశారు.





## వధూవరులను ఆశీర్వదించిన

### జనగామ ఎమ్మెల్యే డా,పల్లా రాజేశ్వర్ రెడ్డి.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)నవంబర్16::మద్దూరు(దూల్మిట్ట): మద్దూరు మండలం, గాగిళ్ళాపుర్ గ్రామానికి చెందిన ఏలూరి కృష్ణ యొక్క కుమారుడి వివాహం గురువన్న పేట బి.ఆర్.ఎస్ పార్టీ యూత్ సభ్యుని సోదరితో ఆదివారం కొమురవెల్లి మండలం, కిష్టంపేట గ్రామంలో మల్లికార్జున గార్డెన్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఇట్టి వివాహ కార్యక్రమానికి జనగామ నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే డా, పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై నూతన వధూవరులు (రేఖ కృష్ణబాబు)లను ఆశీర్వదించి వివాహ శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారి వీర అభిమాని మద్దూరు మండలం, గాగిళ్ళాపుర్ గ్రామానికి చెందిన (ఏలూరి బాలకృష్ణ) యొక్క కుటుంబ సభ్యులను కలిసి వెళ్ళడం జరిగింది. వారి వెంట బి.ఆర్.ఎస్ పార్టీ తెలంగాణా రాష్ట్ర నాయకులు డాక్టర్ గదరాజు చందు, మరియు మద్దూరు మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## వికలాంగులకు మూడు చక్రాల సైకిళ్ల మంత్రి సీతక్క సహాయంతోఅందజేత

వెంకటాపురం, నవంబర్16, ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సతీష్ : ములుగు జిల్లా వాజేడు మండలం ఏడ్చేర్లపల్లి, కొత్తూరు, ఎస్.సి కాలనీ గ్రామాల్లో అర్హులైన దివ్యాంగులకు ఆదివారం వీల్చైర్లు, మూడు చక్రాల సైకిళ్లను పంపిణీ చేశారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ప్రోత్సాహంతో అలిమ్కో సంస్థ ఈ సహాయాన్ని అందించింది. వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేందర్, ఏడ్చేర్లపల్లి మాజీ సర్పంచ్ వాసం మల్లీశ్వరి చేతుల మీదుగా లబ్ధిదారులకు వాహనాలు అందజేశారు. లబ్ధిదారులు కర్నె అఖిల్, మంచిర్ల రాకేష్, నక్క మేవాలాల్ తదితరులు మంత్రి సీతక్కకు, అలిమ్కో సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కార్మికునికి ఆర్థిక చేయుత మహాజన కార్మిక సంక్షేమం ఆధ్వర్యంలో..


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.అశ్వాపురం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 16:మండలంలో అమేర్ధ గ్రామానికి చెందిన ఐటిసి పిఎస్పిడిలో బదిలీ కార్మికుని గా పని చేస్తున్న, ఇరుగు సాంబశివరావు గత కొంత కాలంగా అనారోగ్యం తో ఉండటం తో ఆయన వైద్య ఖర్చులకోసం మహాజన కార్మిక సంక్షేమ వారి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఆయన ఊపిరితిత్తుల క్యాన్సర్ వ్యాధి తో గత కొన్ని రోజులుగా బాధపడుతూ ఉన్నారు. విషయం తెలుసుకున్న యం. కె. యస్ అధ్యక్షుడు దేపంగి గొపాల కృష్ణ అధ్యర్య%శీ%లో వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఇరవై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలోఎమ్.శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు, ఎం.సత్యనారాయణ, సి.హెచ్ నరసింహారావు, కె.హనుమంతు రావు, ఎన్.నడిపిరాజు, ఏం. సత్యనారాయణ,వి.రమేష్, ఎమ్. రాము, కె.కృష్ణ, కె.కొండయ్య, ఎస్ కిరణ్ కుమార్,వి.నరేష్, కె కల్యాణ్, ఎస్.ప్రసాద్, కె. వెంకటేశ్వర్లు, ఎస్. నరసింహరావు,డి. నరసింహారావు,ఆర్.రవి, కె. రఘు, ఎమ్.శ్రీనివాస్,డి.గోపాల కృష్ణ లు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరాలతో పేద ప్రజలకు మేలు

జగిత్యాల జిల్లా నవంబర్ 16 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం రాజారాం గ్రామంలో బిజెపి నాయకులు నల్లవెల్లి సుజన్ రెడ్డి ఆధ్వర్యంలో సన్ రైస్ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సుజన్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు వైద్య సేవలు అందించేందుకు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నా మని అన్నారు. ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. దీర్ఘకాలిక సీజనల్ వ్యాధులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు అవగాహన కలిగించారు. అనంతరం వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరాన్ని నాయకులు ప్రత్యేకంగా పర్యవేక్షించారు. ప్రతి నిత్యం క్యాంపులో ఏర్పాట్లు, పరీక్షలు, మందుల పంపిణీ కార్యక్రమాలు ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటూ క్యాంపు విజయ వంతానికి కృషి చేశారు. వైద్య శిబిరంలో పలు వ్యాధులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. బీపీ, షుగర్, జ్వరం ఈసీజీ, పరీక్షలు నిర్వహించారు. వైద్య నిపుణుల పర్యవేక్షణలో 222 మందికి వైద్య శిబిరంలో వైద్య సేవలు అందజేశారు ఈ.కార్యక్రమంలో బిజెపి నాయకులు రంగు శ్రీధర్ పుప్పాల శ్రీనివాస్ శిర్ప సంతోష్ పెంకర్ల విష్ణు బొమ్మ కంటి పోచమల్లు సింగం శంకర్ మరియు ఆర్ఎంపీలు ఇరువత్తుని సుదర్శన్ గట్ల రాకేష్ మరియు వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమానికి సహకరించిన రాజారం గ్రామ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు

## సిపిఐ పార్టీ శతాబ్ది ముగింపు ఉత్సవాలను జయప్రదం చెయ్యండ్ని కమటం వెంకటేశ్వరరావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/ 16సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుల్ను అశ్వాపురం మండలం మల్లెలమడుగు గ్రామ పంచాయతీలో ఇంటింటికి సిపిఐ పార్టీ నేతలు వెళ్లి కరపత్రాలు పంచుతూ ,విరాళాలు సేకరిస్తున్నారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావుమాట్లాడుతూ1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ భారత గడ్డపై సిపిఐ 100 ఏళ్ళు పూర్తి చేసుకున్నది భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని తొలత గర్జించిన ఏకైక పార్టీ సిపిఐ దేశవ్యాప్తంగా ఉత్సవాలు ఉత్సాహభరితంగా జరుగుతున్నాయి, బ్రిటిష్ వారి నుండి మన దేశ విముక్తి కొరకు రాజీలేని పోరాటాలు చేస్తున్నందునే ఆనాడు పార్టీపై నిషేధం విధించారు కాన్పూర్ మిరట్ పెషవర్ తదితర కుట్ర కేసులను పెట్టి జైల్లో నిర్బంధించారు వెట్టి చాకిరి విముక్తి కొరకు కార్మిక విద్యార్థి రైతు యువజన మహిళా.తదితర ప్రజాసంఘాల నిర్మించి ఆనాటి నుండి నేటి వరకు అనేక ప్రజా ఉద్యమాలు చేసి ప్రజల మన్ననలు పొందిన ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు. అశ్వాపురం మండలంలో ప్రజలంతా ఖమ్మంలో జరిగే బహిరంగ సభలో వేలాదిగాపాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండలం సహాయ కార్యదర్శులు కమటం వీరన్న, దంతాల జగదీష్, కమటం మనోజ్, బుర్రి దేవేందర్, కాశబోయిన నరేష్, తదితరులు పాల్గొన్నారు





## ఆయుధంతో కొడితే గాయం

### అవుతుంది - అక్షరంతో కొడితే చరిత్ర అవుతుంది

జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ ప్రశ్నించే గొంతుక ు- సిహెచ్ యాదయ్య (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 16:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలో.. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా ప్రతి వార్త నిజాన్ని నిర్భయంగా చూపిస్తున్న టువంటి వ్యక్తి సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ. ప్రజల సమస్యల పట్ల నిత్యం ప్రజల కోసం ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్నప్పటికీ వాటిని వెలుగులోకి తెచ్చి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యే దిశగా.. తన టీం ద్వారా సమస్యలు పరిష్కారం దిశగా ముందుకు సాగుతున్నటువంటి జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ.. మంచి వార్తలు రాసే ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అండగా ఉంటుందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య పేర్కొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 17నవంబర్2025

## గ్రామీణతపాలఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

ఏ జి డి ఎస్ యు ఆల్ ఇండియా మాజీ జనరల్ సెక్రెటరీ ఎస్ఎస్ మహాదేవయ్య రెండో రోజు కొనసాగి ముగిసిన ద్వై వార్షిక మహాసభలు నూతన కమిటీని ప్రకటించిన సర్కిల్ కార్యదర్శి బండి జయరాజు ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 16) సూర్యాపేట: గ్రామీణ తపాలా ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని వారి సమస్యలు పరిష్కారం అయ్యేవరకు నిరంతర ఉద్యమాలు చేపడుతామని ఏఐజీడీఎస్యు ఆల్ ఇండియా మాజీ జనరల్ సెక్రటరీ ఎస్ఎస్ మహాదేవయ్య కేంద్ర ప్రభుత్వాన్ని, పోస్టల్ శాఖను డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని స్టార్ బంకెట్ హాల్లో సర్కిల్ ఉపాధ్యక్షులు శంకరయ్య అధ్యక్షతన గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్రసర్కిల్ 5వ ద్వైవార్షిక మహాసభలు రెండో రోజు కొనసాగగా విశిష్ట అతిథిగా పాల్గొని మాట్లాడారు తాను గత 25 సంవత్సరాలుగా ఏఐజీడిఎస్యు ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీగా పనిచేస్తున్నానని 34 ఏళ్ల తన సర్వీసులో ఎలాంటి ఒడిదుడుకులు ఎదురైనా అయినా జిడిఎస్ ల సమస్యలపై ఆల్ ఇండియా జీడిఎస్ ల సహకారంతో ఉద్యమాలు చేపడుతూనే ఉన్నామని గత డిసెంబర్ 23న జరిగిన నిరవధిక సమ్మె సందర్భంగా అన్ని రాష్ట్రాల్లో సమ్మె ఉద్ధృతం కావడం వల్ల ముఖ్యంగా తెలంగాణ, ఏపీ, చతిస్గడ్, జార?ండ్, గుజరాత్, సమ్మె ఉద్ధృతంగా కొనసాగిందని అందుకే ప్రభుత్వం ఎంగేజ్మెంట్ రూల్స్ ఉపయోగించి అనేకమంది జీడిఎస్ ని టర్మినేట్ చేశారని వారందరినీ విధుల్లో చేరేవరకు డివిజన్, సర్కిల్ నాయకులు ఎంతో కృషిచేసి విజయం సాధించాలని అందులో భాగంగా గత నెల తొమ్మిదిన తను కూడా టెన్ బి నోటిస్ ఇచ్చి విధులను తొలగించారని ఇది కొందరు అధికారులు చేసిన కుట్రని అన్నారు దీనికి నేను భయపడడం లేదని తిరిగి మరల విధుల్లోకి చేర్తానని విశ్వాసం ఉందని అందుకు మీ పోరాటాలే నిదర్శనం అన్నారు ఎనిమిదో వేతన సంఘంలో జీడిఎస్లను తీసుకునే వరకు పోరాటం చేస్తామన్నారు అంతకుముందు ఇంచార్జ్ ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ సుబ్రమణి ఎన్ ఎఫ్ పి మాజీ జనరల్ సెక్రటరీ సురేష్ మాట్లాడుతూ మహాదేవయ్య తిరిగి విధుల్లో చేరేవరకు కేంద్ర నాయకత్వం ఇచ్చే పిలుపుమేరకు ఉద్యమాలు నిర్వహించాలని కోరారు అనంతరం కేంద్ర రాష్ట్ర సంఘాల నుండి విచ్చేసిన నాయకులను రాష్ట్ర సర్కిల్ ప్రధాన కార్యదర్శి బండి జయరాజ్ ఆధ్వర్యంలో సన్మానించి నూతన కమిటీని వెల్లడించారు కాగా రాష్ట్ర సర్కిల్ అధ్యక్షులుగా శంకరయ్య ప్రధాన కార్యదర్శిగా బండి జయరాజ్ సహాయ కార్యదర్శిగా నాగరాజు తోపాటు 15 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వారిని కూడా సన్మానించారు దీంతో రాష్ట్ర మహాసభలు ముగిశాయి ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సంఘం అధ్యక్షులు బి. వెంకటేశ్వర్లు, మాజీ అధ్యక్షులు బివి రావు, సంఘం నాయకులు పట్టాభి రామయ్య, ముతేష్,చారి, ముక్తర్మమ్మద్,ఆంజనేయులు, ఓ లింగయ్య, రిసెప్షన్ కమిటీ చైర్మన్ నాగరాజు సూర్యాపేట డివిజన్ ప్రెసిడెంట్ చలిగంటి పుల్లయ్య, కోశాధికారి కరుణాకర్,జలాల్, తిరుపతయ్య, సత్యం, వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన సిడబ్ల్యుసి సభ్యులు, డివిజన్ కార్యదర్శులు, బేరర్స్, తదితరులు పాల్గొన్నారు...






## జగిత్యాల లైన్‌మెన్ల మందు పార్టీ సస్పెన్షన్

జగిత్యాల జిల్లా నవంబర్ 16 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల టౌన్%-%1 సెక్షన్ కార్యాలయంలో స్టాఫ్ రూమ్‌లో మందు పార్టీ చేసిన అసిస్టెంట్ లైన్‌మెన్లు ఏ. ప్రభాకర్, జి. బాలకృష్ణ, వి. రాజశేఖర్‌ను ప్రాథమిక విచారణ తర్వాత డీఈ గంగారాం సస్పెండ్ చేశారు.ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి తీవ్రంగా స్పందిస్తూ సబ్‌స్టేషన్‌లు, కార్యాలయాల్లో అనైతిక చర్యలు చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించమని, నియమాలు ఉల్లంఘిస్తే తక్షణమే విధుల నుండి తొలగిస్తామని హెచ్చరించారు. ఇందుకు సంబంధించి హెచ్‌ఆర్డి అడ్వైజరీ మెమో జారీ చేసింది.



## బిర్లా ఐలయ్య కు ఘన స్వాగతం..

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య కి గణ స్వాగతం పలికిన బచ్చనపేట మండల యువజన నాయకుడుకళ్లెంరమేష్.ఆధ్వర్యంలో చిన్న రామన్ చెర్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు నూనె ముంతల బాపు గౌడ్, డీలర్ మగలపెల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గుడీకందుల యాదగిరి ,మడలొజు కృష్ణ మూర్తి, కంత్రి రవి ,కంత్రి భాగ్య, యవల్ల భాగ్య ,తెలంగాణ ఉద్యమ కళాకారిణి కళ్లెం శైలజ.

## గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు సంబరాలు...

### పాల్గొన్న కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, కేసిరెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ వేడుకల్లో మాజీ మున్సిపల్ కౌన్సిలర్, మల్లవరం అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న, మాజీ ఎంపిటిసి ఎండి మసూద్, జింగిటి విద్యనాథ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలో ఇల్లు పూర్తిచేసుకుని, గృహ ప్రవేశం వేడుకలకు పాల్గొనందున సంతోషంగా ఉందని అన్నారు. గ్రామస్థాయిలో నిరుపేదల ఇంటి కల నెరవేరిందని, గత 10 సంవత్సరాలలో ఒక ఇల్లు కూడా రాక ప్రజలు ఇబ్బందులకు గురయ్యారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో పేద ప్రజలు సంతోషంగా ఉన్నారని, రానున్న రోజుల్లో పేద ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దుల గుట్ట చైర్మన్ ఆముదల మల్లారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్,బచన్నపేట మండల ఉపాధ్యక్షులు బాల్నే రాజేష్, సిద్ధులగుట్ట మాజీ చైర్మన్ గాలి కృష్ణ, సిద్ధులగుట్ట డైరెక్టర్ ఇమ్మడి తిరుపతి రెడ్డి, కేసిరెడ్డిపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు బాల్నే రమేష్, గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి దర్శన్ రెడ్డి, తుడం చంద్రయ్య, ఇమ్మడి మహేందర్ రెడ్డి, దామెర బాల్ నర్సయ్య, వద్దుల మల్లయ్య, బాల్నే శంకరయ్య, అజయ్, రాజమౌళి, దాత్రపు నరేష్,కోక్కలకొండ బాబు, ఇరుగు ప్రకాష్, కర్రీ నరేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకే డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు




జగిత్యాల జిల్లా నవంబర్ 16 ప్రజా గొంతుకు న్యూస్ జగిత్యాల జిల్లాలో మత్తులో వాహనం నడపడం చట్ట విరుద్ధమే కాకుండా, సమాజానికి తీవ్ర ముప్పు. డ్రంకన్ డ్రైవ్‌పై జీరో టాలరెన్స్ విధానంతో కఠిన%శీ% అయిన చర్యలు కొనసాగుతాయి. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే తప్పకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం అని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు. గడిచిన 10 నెలల్లో జిల్లా వ్యాప్తంగా 8686 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగిందని అని మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణమైన వారిపై 304-%××% ఐపిసి సెక్షన్ కింద కేసులు బుక్ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సిఫారసు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా లో రోడ్డు ప్రమాద నివారణ చర్యల్లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిరంతరం నిర్వహిచడం జరుగుతుదని అన్నారు. డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడిన వారిని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తూ, ప్రజలలో అవగాహన కల్పిస్తున్నా%శీ% అన్నారు.



## బీర్ల ఐలయ్యతో బోడపాట్ల ఐలయ్య...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం ,చిన్న రామచర్ల గ్రామంలో దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో నక్క వాని గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోడపాట్ల ఐలయ్య.

## ఘనంగా దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం, చిన్నారాం చర్ల గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య గారి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లేశం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కామ మల్లేశం, కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చేవెళ్ల సంపత్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, కురుమ సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేష్, జనగామ మార్కెట్ మాజీ చైర్మన్ బాలే సిద్దలింగం, బచ్చన్నపేట మండల అధ్యక్షుడు జూకాంటి కిష్టయ్య, శ్రీనివాస్ విగ్రహం దాత కెమిడి రాజు, ఒగ్గు బిర్ల కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒగ్గు రవి, కురుమ సంఘం నేత గోరిగె నరసింహులు, బిజెపి నాయకులు బెజాడి బీరప్ప, చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జంగిటి విద్యనాథ్, మాజీ ఎంపిటిసి ఎండి మసూద్, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, ఒగ్గు బీర్ల కళాకారుల సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు బండి వీరస్వామి, చౌదరి పెల్లి రోశయ్య, కురుమ సంఘం పట్టణ అధ్యక్షులు బాలే కురుమ సంఘం దేవరుప్పుల మండల అధ్యక్షులు మొటికే ఆంజనేయులు, మల్లేశం, మోటె మల్లేష్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్య శ్రీ బాపురెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మ కరుణాకర్ రెడ్డి, పోతుల రాములు యాదవ్,కోక్కలకొండ బాబు, కళ్లెం రమేష్ ,కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు, కుల సంఘాల నాయకులు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నరు.



## అందరికీ సన్న బియ్యంతో పాటు సంచి పంపిణీ

– తెలంగాణ పౌర సరఫరాల శాఖ జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామంలో నేడు రేషన్ వినియోగ లబ్ధిదారులు 380 రేషన్ లబ్ధి దార్లకు ఈ సంచులను రేషన్ నిర్వాహకులు పంపిణీ చేశారు.

## జిల్లా ఉపాధ్యక్షులుగా పెనిమిల్లి వెంకటేష్ నియామకం




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం 78 సం.ల స్వతంత్ర భారత దేశంలో రజకుల బతుకులు ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఆధునిక కంప్యూటర్ యుగంలో కూడా విద్యా రంగంలో , ఉద్యోగ , ఆర్థిక రాజకీయ సామాజిక రంగాల్లో వెనుకబడే ఉండటం చాలా బాధాకరమని మిన్నలపురం జలంధర్ ఆవేదనను వ్యక్తం చేశారు. జనగామ జిల్లా బచ్చన్నపేట్ మండలం రజక భవనంలో 16-11-2025 ఆదివారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మిన్నలపురం జలంధర్ , బచ్చన్నపేట్ రజక సంఘం కులం పెద్ద మనిషి దేవరకొండ వెంకటేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్యనాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏదునూరి వీరన్న, కళామండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యామంకి యుగేంధర్, మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసర్ల యాకలక్ష్మి, జిల్లా గౌరవ అధ్యక్షులు ఉల్లెంగుల రాములు,జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి కోలిపాక రాములు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ బచ్చన్నపేట్ నివాసి జనగామ జిల్లా ఉపాధ్యక్షులుగా పెనిమిల్లి వెంకటేష్ ను ఏకగ్రీవంగా ఎన్నికైన వారికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్ నియామక పత్రం అందజేశారు. ఈసందర్భంగా రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులు వారికి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో ఈస్ట్ జోన్ కన్వీనర్ నార్లగిరి కుమారస్వామి,జిల్లా కార్యదర్శి ఉల్లెంగుల రాజు, జిల్లా ముఖ్యసలహాదారులు మడెల్పాటి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాశం పాపయ్య, దేవరకొండ మల్లేష్,దేవరకొండ రమేష్,పెలివెల్లి భారత్,రాజు,పి.శ్రీను ,పి.బాను,కాసర్ల రాజు,దేగెరి బాల్ రాములు, పి.శ్రీనివాస్,పోచంపల్లి చంద్రం,డి.మహేష్,డి.కనకయ్య ,సాతెల్లి ప్రశాంత్, పోచంపల్లి నాగరాజు ,పి.శ్రీనివాస్, పి.నర్సయ్య,డి.క్రాంతి ,కాసర్ల రాములుపి.చంద్రం ,బి.వెంకటేష్ , పి.భానుచందర్,పి.కర్ణాకర్,డి.మల్లేష్,డి.శ్రను ,కోలిపాకశ్రీకాంత్,కె.శ్రీనివాస్ ,పి.బాల్నర్సి ,పి.చందు ,డి.బిక్షపతి ,కె.సాయి తదితరులు పాల్గొన్నారు.